# విశాలాంధ్ర



ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

సోమవారం 11 నవంబర్ 2024 8 పేజీలు


# నిధుల సాధనే లక్ష్యం

- పోలవరం, చింతలపూడి ఎత్తిపోతల పథకం
- ఫిషింగ్ హార్బర్, కొల్లేరు రెగ్యులేటర్ సాధన
- నేతలు గళం విప్పితేనే ఫలితం
- నేటి నుండి అసెంబ్లీ సమావేశాలు

**విశాలాంధ్ర బ్యూరో, ఏలూరు:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక కీలకమైన అసెంబ్లీ సమావేశాలు నేటి నుంచి జరగనున్నాయి. . ఈసారి నిర్వహించే సమావేశాలలో వార్షిక బడ్జెట్ ఆమోదం,పలు కీలక అంశాలపై చర్చతో పాటు బిల్లులను ఆమోదించనున్నారు. ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం రెండు వారాలపాటు సమావేశాలు జరగవచ్చని తెలుస్తోంది. తొలి రోజున బడ్జెట్ ప్రతిపాదనలు పెట్టనున్నారు. సాధారణంగా బడ్జెట్ సమావేశాల సమయంలోనే శాఖల వారి నిధుల కేటాయింపు, అభివృద్ధి, సంక్షేమ అంశాలు,కీలక ప్రజా సమస్యలపై విస్తృత చర్చ సాగుతుంది. ఒకవైపు పద్దుల వారి,మరోవైపు ప్రశ్నల రూపంలో జిల్లాకు సంబంధించిన అభివృద్ధి అంశాలపై మాట్లాడి నిధులు రాబట్టుకునే అవకాశం ఉంటుంది. నేటి నుండి ప్రారంభం కానున్న సమావేశాలలో అధికార పార్టీ ఎమ్మెల్యేలు సమావేశాలను సద్వినియోగం చేసుకుని గళం ఇప్పాలని ప్రజానీకం కోరుతున్నారు.

**నిధులు సాధనే లక్ష్యం...**

ప్రధానంగా శాశ్వత అభివృద్ధి, ఉపాధి రంగాలు, మౌలిక సదుపాయాలకు నిధులు సాధించడంతోపాటు, వైసీపీ పాలనలో అదుపు లేకుండా సాగిన అవినీతి, అక్రమాల అంశాలను ప్రస్తావించాల్సిన అవసరం ఉంది. కీలకమైన పోలవరం నిర్వాసితుల నష్టపరిహారం, మౌలిక సదుపాయాల కల్పన, చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తితో పాటు ఇతర ▶మిగతా 2లో..

# ఘనంగా వీరన్న వర్ధంతి

- కమ్యూనిస్టుగా జీవించడం కొందరికే సాధ్యం...
- మొగళ్ళపు వీరన్న చిరస్మరణీయులు
- సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

**విశాలాంధ్ర - జంగారెడ్డిగూడెం:** అత్యున్నతమైన వ్యక్తిత్వం కలిగిన వారే చివరి వరకు కమ్యూనిస్టులుగా జీవిస్తారని, ఆ కోవకు చెందిన వారే మొగళ్ళపు వీరన్న అని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య అన్నారు. ఆదివారం జంగారెడ్డిగూడెం పట్టణంలో మొగళ్ళపు వీరన్న 35వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత శ్రీనివాసపురం రోడ్డులో ఉన్న మొగళ్ళపు వీరన్న విగ్రహాన్నికి సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఏరియా హాస్పిటల్‌లో ఉన్న మొగళ్ళపు వీరన్న విగ్రహాన్నికి సీపీఐ మండల కార్యదర్శి జంపన వెంకటరమణ రాజు, వీరన్న మనుమడు శ్యామ్ ,వీరేందర్‌లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కృష్ణ చైతన్య మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయాల్లో చొక్కా మార్చినంత ఈజీగా ▶మిగతా 2లో..

## ప్రభుత్వ పథకాలకు బ్యాంకు, ఆధార్ అనుసంధానం చేసుకోండి

**విశాలాంధ్ర - కాకినాడ :** ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారందరూ తమ బ్యాంకు ఖాతాలను ఆధార్ నెంబర్, మొబైల్ నెంబర్‌తో అనుసంధానం చేసుకోవాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఎన్‌పీసీఐ మ్యాపింగ్ ద్వారా ప్రభుత్వ పథకాలు అర్హులకు మంజూరు చేసిన ఆర్థిక సహాయం తమ బ్యాంకు ఖాతాల్లో జమ కోసమేనని బ్యాంక్ ఖాతాలకు ఆధార్, మొబైల్ నెంబర్ అనుసంధానం అని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 20,96,877 మంది పౌరులు ఉండగా అందులో 18 ఏళ్లు పైబడిన వారు 17,11,043 మంది ఉన్నారని, 14,36,555 మంది నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎన్‌పీసీఐలో తమ బ్యాంక్ అకౌంట్‌ను ఆధార్‌కార్డు, మొబైల్ నెంబర్‌తో అనుసంధానం చేసుకున్నారని, 2,74,488 మంది ఇంకా తమ బ్యాంక్ ఖాతాలకు ఆధార్, మొబైల్ నంబర్‌తో అనుసంధానం చేసుకోవాలన్నారు వీరందరూ ఎన్‌పీసీఐ మ్యాపింగ్ చేసుకోవాలని ఆయన కోరారు.

# 'బోట్ క్లబ్ పార్కు' అభివృద్ధికి నిధులు ఏవి?

**విశాలాంధ్ర - కాకినాడ :** మైసూరు బజ్జీలో మైసూర్ లేనట్టుగా నేతి బీర కాయలో నెయ్యి లేనట్టుగా కాకినాడ నగరపాలక సంస్థకు చెందిన బోట్ క్లబ్ పార్కులో పర్యాటక బోటువిహారం లేకుండా అభివృద్ధికి తావు లేకుండా తయారయ్యిందని పౌర సంక్షేమ సంఘం పేర్కొంది. ఆదివారం ఉదయం పౌరసంఘం నాయకులు పార్కును పరిశీలించిన మేరకు అధికారులకు లేఖ వ్రాసారు. పార్కులోని చెత్తలను తరలించకుండా పర్యవరణానికి హనికరంగా దగ్ధం చేయడం జరుగుతున్నదన్నారు. నీటి దుర్వినియోగం ఎక్కువగా వుందన్నారు. చెరువు పొడవునా రైలింగ్‌ను ఆనుకుని పదిహేను అడుగుల వెడల్పు వున్న బాట మార్గం అంతా చెత్తలు పొదలు తుప్పలతో నిండి వుందన్నారు. పాములు పెరిగే అవకాశం ఏర్పడిందన్నారు. కరెంటు వైర్లు, కేబుల్ వైర్లు, ఫీజు బాక్సులు ఓపెన్‌గా ఉండడం వలన ప్రమాదం వాటిల్లే పరిస్థితి వుందన్నారు. పిల్లలు ఆడుకునే క్రీడా పరికరాలు అతితక్కువగా వున్నాయని వున్న వాటికి తుప్పు పట్టి శిథిలమై వృధాగా అలంకరణ ప్రాయమ య్యాయన్నారు. వెలుతురు కల్పించే విద్యుత్ దీపాలు కరువయ్యాయన్నారు. తాగిపడేసిన మద్యం సీసాలు అపారిశుధ్యం బెడద ఎక్కువగా వుందన్నారు. శునకాల సంఖ్య అధికంగా వుండాన్నారు. తగిన సిబ్బంది లేకపోవడం వలన అజమాయిషీ కొరవడి సిసి కెమెరాల నిర్వహణ కరువయ్యి అసాంఘిక బెడద ఏర్పడిందన్నారు. రాత్రి వేళల్లో మాదకద్రవ్యాల గుడారాలు కొలువవుతున్నాయన్నారు. పార్కు బయట పలు మహనీయుల విగ్రహాల పెయింటింగ్స్ పాడయి నందున వాటికి రంగులు వేయించాలన్నారు. రోడ్డు మీద రైల్వే ట్రాక్ మీద ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ తగిన రక్షణ చర్యలు వహిస్తూ బస్సు లు రైళ్లు నడుస్తున్నాయని అదే రీతిగా బోట్ క్లబ్ చెరువులో తగిన క్రమశిక్షణ పరిరక్షణ కల్పించే చర్యలు వహించి బోటు మీద షికారు నిర్వహించే పర్యాటక ప్రగతి కల్పిస్తే స్మార్ట్ సిటీ ఖ్యాతి ఇనుమడించే అవకాశం ఉంటుందన్నారు. గత రెండేళ్లుగా ముగ్గురు ప్రత్యేక అధికారులు 6గురు కమీషనర్లు మారినా బోట్ క్లబ్ పార్కు అభివృద్ధికి నిధులు కేటాయించ లేదన్నారు. విలీన గ్రామాల వెతల వలన ఎన్నికలు జరగక ఆర్థిక ▶మిగతా 2లో..

## నిర్దేశించిన ధరలకే ఇసుక: కలెక్టర్

**విశాలాంధ్ర -భీమవరం:** ఇసుక వినియోగదారుడు ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే ఉచిత ఇసుకను పొందాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. జిల్లాలో ఇసుక అందుబాటులో లేనందున తూర్పుగోదావరి జిల్లా తీపర్రు - 2-3, ఔరంగాబాద్ రీచ్‌ల ద్వారా ఇసుకను పొందేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. వినియోగదారుడు ఉచిత ఇసుకను పొందుటకు ఇసుక వెలికితీత, లోడింగ్, అంతర్గత రవాణా, అన్లోడింగ్, ఇసుక రీచ్‌ల నిర్వహణ చార్జీలు, జీఎస్టీ తో కలిపి టన్ను ఒక్కింటికి తిపర్రు లో రూ.96.02, ఔరంగాబాద్ లో రూ.229 చెల్లించాల్సి ఉందని, దీనికి రవాణా చార్జీలు అదనం అన్నారు. ఇప్పటికే ఫలుదఫాలుగా ట్రాన్స్పోర్ట్ తో చర్చించి వినియోగదారుడికి నష్టంలేని విధంగా రవాణా చార్జీలను నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఇసుక రవాణా వాహనం కొరకు జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన ఇసుక ఫెసిలిటేషన్ సెంటర్ నెంబర్లకు 93914 45753, 86682 91997, 81869 39223, 95501 75144, 80991 99883, 91820 37274లకు ఫోన్ చేసి పొందవచ్చునని తెలిపారు. సంబంధిత వాహనంలో వినియోగదారుడు నేరుగా రీచ్ కు చేరుకుని ఆధార్ కార్డు ద్వారా ఉచిత ఇసుకను టన్ను ఒక్కింటికి నిర్దేశించిన చార్జీలను చెల్లించి పొందవచ్చునని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## వీరన్న వర్ధంతి

(1వ పేజీ తరువాయి)

రాజకీయనాయకులు పార్టీలు మారుస్తున్నారని, నిబద్ధత గల వీరన్న వంటి వారే చివరి వరకు కమ్యూనిస్టుగా కొనసాగుతున్నారన్నారు. వీరన్నకు ఉన్న సామాజిక స్పృహతో పాటు కమ్యూనిస్టు పార్టీ పట్ల ఉన్న అంకితభావంతో జంగారెడ్డిగూడెం ప్రాంతంలో పార్టీ అభివృద్ధికి కృషి చేసిన మహనీయుడని అన్నారు. వీరన్న ఒకవైపు నిబద్ధత గల కమ్యూనిస్టుగా ఉంటూ దానధర్మాలు చేయడంలో ముందంజలో ఉండేవారని అన్నారు. జంగారెడ్డిగూడెం ఏరియా హాస్పిటల్‌కు 5 ఎకరాలు, సబ్ స్టేషన్ నిర్మాణానికి 2.5 ఎకరాలు పేదల ఇళ్ల నిర్మాణానికి 5 ఎకరాలు ఇచ్చిన దాత మొగళ్ళపు వీరన్న అని కొనియాడారు. పుట్టిన ప్రతి వారు మరణించక తప్పదని, కానీ జీవించిన కాలంలో ప్రజలకు సేవ చేసిన వారిని పదికాలాలపాటు ప్రజలు తలచుకుంటారని, వీరన్న మరణించి 35 సంవత్సరాలు గడిచినప్పటికీ నేటికీ ఈ ప్రాంతంలో ఆయన చేసిన సేవలు గురించి ప్రజలు చెప్పు కుంటుంటారని, దానధర్మాలు, ప్రజాసేవతో పాటు, జంగారెడ్డిగూడెం ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధికి విశేష కృషి జరిపిన వీరన్న చిరస్మరణీయులు అని అన్నారు. వీరన్న స్ఫూర్తితో ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు. వీరన్న కుమారుడు మొగళ్ళపు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తన తండ్రి మొగళ్ళపు వీరన్న చివరి వరకు కమ్యూనిస్టుగా జీవించారని, కమ్యూనిస్టు పార్టీకి తమ కుటుంబ తోడ్పాటు ఎప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు వరకా శ్యామల, అయితా సురేష్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నాయకులు విఘ్నేష్, బొక్కా శ్రీను, చింతరాజుల శ్రీను, సుంకర రాధాకృష్ణ, దయామణి, సంజీవ్, జగన్నాధ లక్ష్మణ్, గొలిమే బాలయేసు, లొట్టి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# ఆధునికరణకు నోచుకోని మార్టేరు లాకులు?

**విశాలాంధ్ర - పెనుమంట్ర:** తమది రైతుల ప్రభుత్వమని ఆర్భాటంగా ప్రచారం చేసుకున్న గత వైసీపీ ప్రభుత్వం సాగులో అత్యంత కీలకమైన నీటిపారుదల వ్యవస్థను నిర్లక్ష్యం చేసింది. మార్టేరు జల వనరుల సెక్షన్ పరిధిలోని నిడదవోలు నరసాపురం ప్రధాన కాలువపై మార్టేరు (నెగ్గి పూడి)లో లాకు శిథిలావస్థకి చేరింది. దీంతో టీడీపీ ప్రభుత్వ హయాంలో లాక్కుకు కొత్త తలుపులు ఏర్పాటు చేశారు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం మిగిలిన పనులను ఐదేళ్లుగా పట్టించుకోలేదు.

**ప్రభుత్వం మారడంతో....**

మార్టేరు లాకు బ్రిటిష్ వారి హయాంలో నిర్మించారు. ఇటీవల ఈ పురాతన కట్టడం శిథిలావస్థకు చేరుకోవడంతో అధికారులు ఆర్థిక సంఘం నిధులు డెల్టా ఆధునీకరణ క్రింద రూ.128 కోట్లతో మార్టేరు నుంచి మొగల్తూరు వరకు కాలువపై నిర్మాణ పనులు చేపట్టారు. ఇందులో సుమారు రూ. 75 లక్షలతో స్థానిక లాకు ఆధునీకరణ పనులకు శ్రీకారం చుట్టారు. తొలిత ఈ పనులు వేగంగా సాగాయి. ప్రాథమిక దశ పనులు పూర్తయిన తరుణంలో ప్రభుత్వం మారడంతో వీటిని పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. లాకు పై భాగంలో పాడైన నిర్మాణాన్ని సరిదిద్ద లేదు. తలుపులకు సంబంధించి ఇనుప దిమ్మలకు ఇటుకలు పెట్టి నెట్టుకొస్తున్నారు. లాకులు వద్ద ఒకవైపు గోడ నిలువుగా బీటలు వారింది. సిబ్బంది నివాస భవనాలు సైతం పాడయ్యాయి. నిర్మాణ ప్రదేశంలో తూడు, ఇతర వ్యర్థాలు అడ్డుపడి నీటి ప్రవాహానికి ఆటంకంగా ఏర్పడుతుంది ఈ ప్రాంతంలో గట్టు సైతం కోతకు గురైంది.

**లక్షల ఎకరాల ఆయుకట్టుకు ఆధారం....**

ఈ సెక్షన్ పరిధిలో మార్టేరు నుంచి మొగల్తూరు వరకు52.492 ఎకరాలకు, అదేవిధంగా మార్టేరు నుండి పెరవలి వరకు38.508 ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఈ లాకు మార్టేరు ప్రాంతం నుంచి ప్రారంభమై చించినాడ కాలువ పరిధిలో వేల ఎకరాల్లో సాగు జరుగుతుంది. లాకు వద్ద ఏదైనా ఇబ్బందికర పరిస్థితి ఏర్పడితే ఈ కాలువ పరిధిలో సుమారు లక్ష ఎకరాల పంట భూములపై ప్రభావం పడుతుంది. ఇంతటి ప్రాధాన్యత కలిగిన లాకు, ఇతర నిర్మాణ పనులను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. కనీసం కూటమి ప్రభుత్వమైన రైతుల సంక్షేమం కోసం అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టాలని అందులో భాగంగా మార్టేరు లాకును పరిస్థితిని పూర్తిచేయాలని రైతన్నలు కోరుతున్నారు. లాకు ప్రస్తుత పరిస్థితి పై స్థానిక ఎమ్మెల్యే , ఉన్నత అధికారులకు నివేదిక పంపించడం జరిగిందని మార్టేరు లాకుల అధికారి గుబ్బల జయశంకర్ తెలియజేశారు.

## అప్పులబాధతో వ్యక్తి మృతి

**విశాలాంధ్ర-టి.నరసాపురం:** చేసిన అప్పులు తీర్చలేనని మనస్తాపానికి గురై కలుపు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో ఆదివారం చోటు చేసుకుంది. ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం వల్లంపట్ల గ్రామానికి చెందిన చావల వెంకట దుర్గారావు (35) బస్ డిపోలో ముఠా మేస్త్రిగా పనిచేస్తున్నాడు. ఇతనికి 15ఏళ్ళ క్రితం చావల కనకదుర్గతో వివాహమైంది. ఈ నేపథ్యంలో కుటుంబ ఆర్థిక ఇబ్బందులు కారణంగా చేసిన అప్పులు తీర్చలేనని మనస్తాపానికి గురైన దుర్గారావు ఈ నెల 1న కౌలుకు తీసుకున్న జీడితోటకు కొట్టిన కలుపు మందు పాలలో కలుపుకుని తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. అతనిని స్థానికంగా వైద్యం చేయించి ఆతరువాత జంగారెడ్డిగూడెం ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించినట్లు మృతుని భార్య కనకదుర్గ ఫిర్యాదు మేరకు ఆదివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ కె వెంకటేశ్వరరావు తెలిపారు.

## ఘనంగా బ్రౌన్ జయంతి

**విశాలాంధ్ర -భీమవరం:** తెలుగు సాహిత్యాభివృద్ధికి విశేష కృషి చేసిన ఆంగ్లేయుడు చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ అని, తొలి తెలుగు శబ్దకోశమును ఈయనే పరిష్కరించి ప్రచురించాడని బార్ అసోసియేషన్ అధ్యక్షులు యేలేటి న్యూటన్ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలికల హాస్టల్లో సీపీ బ్రౌన్ జయంతి కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. న్యూటన్ మాట్లాడుతూ బ్రౌన్ డిక్షనరీని ఇప్పటికి తెలుగులో ప్రామాణికంగా ఉపయోగిస్తారనిజ్ తెలుగు జాతికి సేవ చేసిన నలుగురు ఆంగ్లేయులలో ఒకరిగా బ్రౌన్‌ను పరిగణిస్తారన్నారు. తెలుగు పండితులు కలిగోట్ల గోపాల శర్మ మాట్లాడుతూ ఆంధ్ర భాషోద్ధారకుడు మహానుభావుడు అని అన్నారు. చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఆంధ్ర మహాభారతము, 'శ్రీమద్భాగవతము'లను ప్రచురించాడని, తెలుగు నేర్చుకునే ఆంగ్లేయుల కొరకు వాచకాలు, వ్యాకరణ గ్రంథాలు రాసారని అన్నారు. డి రామ నాగేశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు.

## నిధుల సాధనే లక్ష్యం

(1వ పేజీ తరువాయి)

అంశాలపై చర్చించి పరిష్కారం సాధించాలి.

**ప్రభుత్వం దృష్టికి సమస్యలు...**

ఈసారి అసెంబ్లీ సమావేశాలు బడ్జెట్ ప్రధాన అంశంగా నిర్వహిస్తున్న తరుణంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అభివృద్ధి, పెండింగ్ ప్రాజెక్టులు, ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వం దృష్టికి తీసు కువెళ్లి నిధులు తీసుకురావాల్సిన అవస రం ఎమ్మెల్యేలపై ఉంది. కూటమి సర్కారు చేసిన వాగ్దానాలలో ప్రధాన మైనది పోలవరం ప్రాజెక్టు, చింతల పూడి ఎత్తిపోతల పథకంతో పాటు, పశ్చిమగోదావరి జిల్లాలో ఫిషింగ్ హార్బర్, కొల్లేరు రెగ్యులేటర్ నిర్మాణానికి నిధులు మంజూరు అవసరం ఉంది. ముఖ్యంగా ఏలూరు జిల్లాలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి అయ్యే వ్యయంలో రూ.33 వేల కోట్లు సింహభాగం నిర్వాసితులకే చెల్లించాల్సి ఉంది. చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని రెండు దశలలో పూర్తి చేస్తామని ఎన్నికల సందర్భంగా వాగ్దానం చేశారు. దీనికి సంబంధించి రూ.3,782 కోట్లు అవసరమని జలవనుల శాఖ అంచనా..జూన్‌కు తొలిదశ పనులు పూర్తి చేస్తామని ప్రభుత్వం తెలిపింది. నరసాపురం మండలం బియ్యపుతిప్పలో ఫిషింగ్ హార్బర్ నిర్మిస్తామని 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం, 2019-24 మధ్య వైసీపీ ప్రభుత్వం ప్రకటించాయి. అయితే నేటి వరకు ఒక అడుగు కూడా ముందుకు పడలేదు. కొల్లేరులో రెగ్యులేటర్ నిర్మాణంపై వైసీపీ ప్రభుత్వం పెద్ద ఎత్తున హడావుడి చేసి పట్టించుకోలేదు. కూటమి సర్కారులోనైనా ఫిషింగ్ హార్బర్, కొల్లేరు రెగ్యులేటర్ల నిర్మాణంపై దృష్టి సారించాలని, ఆక్వా, పామాయిల్, వరి రైతులకు ప్రోత్సాహాలు దక్కే విధంగా నిధులు కేటాయించే విధంగా ఎమ్మెల్యేలు కృషి చేయాలని జిల్లా వాసులు కోరుతున్నారు.

**పనులు పెండింగ్....**

జిల్లాలో రోడ్ల పరిస్థితి దారుణంగా ఉంది. ఉపాధి అనుసంధాన, మైక్రో ఇరిగేషన్ పథకాల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి. జగనన్న కాలనీలు, పలు శాఖల పరిధిలో అవినీతి అక్రమాలపై విచారణ జరుగుతున్నా ఆశించిన స్థాయిలో లేవు.

**డెల్టా ఆధునికీకరణ జాడేది....**

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఖరీఫ్, రబీలో 9 లక్షల 50 వేల ఎకరాలలో రైతులు వరి సాగు చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో డెల్టా ఆధునికీకరణ ఊసే లేదు. గత ఐదు సంవత్సరాల కాలంలో ఒక పైసా కూడా కేటాయించలేదు. దీంతో కాలువలు పూడుకుపోయాయి. ప్రతి ఏటా వర్షాలు, వరదలకు లక్షలాది ఎకరాలలో పంట దెబ్బతిని రైతాంగం తీవ్రంగా నష్టపోతోంది. బడ్జెట్లో ఆధునికీకరణకు నిధులు కేటాయించే విధంగా ఎమ్మెల్యేలు కృషి చేస్తే ఏప్రిల్‌లో కాలువలు కట్టేసిన తర్వాత పనులు ప్రారంభించి ముందుకు సాగడానికి వీలుంటుంది. అయితే ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు లేరు. గత ఎన్నికలలో ప్రజలు కూటమికి ఏకగ్రీవంగా పట్టం కట్టారు. అధికార ప్రతిపక్ష పాత్రలు రెండింటిని టిడిపి ఎమ్మెల్యేలు కొనసాగించి జిల్లా ప్రజల గళం వినిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు తెలుపుతున్నారు.

## నిధులు ఏవి

(1వ పేజీ తరువాయి)

సంఘం నిధులు రూ.20 కోట్లు స్మార్ట్ సిటీ నిధులు రూ.250కోట్లు రాష్ట్ర ప్రభుత్వం వాడు కున్న రూ.210కోట్లు చెత్త చార్జీల భారంతో ఏర్పడిన రూ.6.50 కోట్లు వసూలు చేయని ప్రభుత్వ భవనాల ఆస్తి పన్ను బకాయిలు రూ.62 కోట్లు కారణంగా నగర పాలక సంస్థ అధికారులు ఎటువంటి అభివృద్ధి పనులు చేయించలేకపోతు న్నారన్నారు. సిటీ ఎమ్మెల్యే రూరల్ ఎమ్మెల్యే స్థానిక ఎంపీ కార్పొరేషన్‌లో భాగస్వామ్యంగా వున్నందున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నిధులు విడుదల చేయించే చర్యలు తీసుకోవాలని కోరారు. బోట్ క్లబ్ పార్కును పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దాలని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్ల పూడి రమణరాజు చింతపల్లి అజయ్ కుమార్, పెద్దింశెట్టి రామకృష్ణ, పులి సతీష్, వెలగా భాస్కర్ విజ్ఞప్తి చేశారు.

## ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేస్తాం

**విశాలాంధ్ర - కొయ్యలగూడెం :** ఆర్యవైశ్యుల అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తామని ,నూతనంగా కొయ్యలగూడెం పట్టణానికి ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా నియమితులైనటువంటి మాటూరు సుధీర్ , కంభంపాటి వెంకట సాయి కృష్ణలు తెలిపారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆర్యవైశ్య వనభోజన కార్యక్రమానికి మండలంలోని సుమారు 1500 మంది ఆర్యవైశ్యులు హాజరై సహపంతి భోజనాలను చేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కొయ్యలగూడెం పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మాటూరి సుధీర్, ప్రధాన కార్యదర్శిగా కంభంపాటి వెంకటసాయి కృష్ణ, కోశాధికారిగా మోటమర్రి ఉమామహేశ్వరరావు లు కార్యవర్గంతో ప్రమాణ స్వీకారాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలోని ఆర్యవైశ్యుల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని, ఆర్యవైశ్యులు అందరినీ ఏకతాటిపై తీసుకువచ్చి వారి వ్యాపార అభివృద్ధికి తాము అండగా నిలుస్తామని, నూతనంగా నియమితులైనటువంటి పట్టణ కమిటీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఆర్యవైశ్యులతో పాటుగా పూర్వపు పట్టణ మండల ఆర్యవైశ్య కమిటీలు, తోడ్పాటునందించాయి. విజయవంతం చేసినటువంటి ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ప్రధాన కార్యదర్శి కంభంపాటి వెంకట సాయి కృష్ణ తెలిపారు.

## రెడ్డి అప్పలనాయుడుకు అభినందనల వెల్లువ

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డిఅప్పల నాయుడుకు ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ చైర్మన్ పదవి కేటాయిస్తూ ప్రకటన రావడంతో ఏలూరు జిల్లా జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జనసైనికులు, జనసైనికులు హర్షం వ్యక్తం చేశారు. పలువురు ప్రముఖులు రెడ్డి అప్పల నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఏలూరులో తాను చేసిన సుదీర్ఘ పోరాటానికి ఫలితంగా ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ చైర్మన్‌గా నియమితులయ్యారని హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర కార్యదర్శి దెందులూరు సమన్వయకర్త ఘంటసాల వెంకటలక్ష్మి, జనసేన పార్టీ మత్స్యకార వికాస విభాగ రాష్ట్ర వైస్ చైర్మన్ మోరు వెంకటనాగరాజు, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు నిమ్మల జ్యోతి కుమార్,ఉమ్మడి ప.గో.జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి,సంయుక్త కార్యదర్శులు ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా,ముత్యాల రాజేష్, కలపాల ప్రేమ్ కుమార్, జనసేన పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ రాష్ట్ర సభ్యులు మేడిచర్ల కృష్ణ, పెదవేగి మండల జనసేన నాయకులు జిజ్జువరపు సురేష్,మొరవనేని వంశీ, ఏలూరు మార్కెట్ యార్డ్ హమాలీ వర్కర్స్ యూనియన్ కమిటీ సభ్యులు, ఏలూరు డిపో ఎన్.ఎం.యు. కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జీవన విధానంలోనే ఆరోగ్య రహస్యం

విశాలాంధ్ర- పాలకోడేరు : మన జీవన విధానంలోనే ఆరోగ్య రహస్యం దాగి ఉందని, ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ టి.శ్రీనివాసరావు ( హైదరాబాద్) పేర్కొన్నారు. శృంగవృక్షం ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన కార్తీక వన సమారాధన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై నిత్య జీవితంలో ఎదుర్కొనే ఆరోగ్య సమస్యల పై ప్రసంగించారు. జీవించినంత కాలం ఆరోగ్యంగా వుండాలన్నారు. అలా వుండాలంటే ప్రతి విషయాన్ని పాజిటివ్ దృక్పథంతో ఆలోచించాలన్నారు.అదే విధంగా ప్రతి వారు ప్రతి ఒక్కరూ ప్రకృతి జీవన విధానాన్ని అలవర్చుకోవాలన్నారు. మనం ప్రకృతిని కాపాడుకుంటే, ప్రకృతి మనల్ని కాపాడుతుం దన్నారు. అనంతరం ఆయనను ఆర్య వైశ్య సంఘం నాయకులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ రాజా మానస, మస్తాన్ కుమార్, సంఘం అధ్యక్షుడు గ్రంధి రాజా, ప్రధాన కార్యదర్శి సోము రామకృష్ణ, ఉపాధ్యక్షులు పూర్ణారావు, యానాదిశెట్టి, కుసుమ గుప్త,అమరా కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## హామీలు అమలు చేయాలి : రాజు

విశాలాంధ్ర కామవరపుకోట: కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి టీవీఎస్ రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక విలేకరులతో టీవీఎస్ రాజు మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలకు సొంత ఇంటి కలను నిజం చేస్తానని ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పగ్గాలు చేపట్టి 150 రోజులు గడుస్తున్నా పట్టించుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి పేదవాడికి గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు స్థలం ఇవ్వటంతో పాటు ఇంటి నిర్మాణాన్ని చేపట్టి లబ్ధిదారునికి అవసరమైన సిమెంటు, ఇసుక, ఐరన్లను ఉచితంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

# పారిశుధ్య కార్మికుడు కొత్తూరి మృతి

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం పురపాలక సంఘంలో పారిశుధ్య విభాగంలో విధులు నిర్వహిస్తున్న కార్మికుడు కొత్తూరి పిచ్చియ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం గుండెపోటుతో మరణించారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. 20 సంవత్స రాలుగా జంగారెడ్డిగూడెం పంచాయతీ నుంచి ఇప్పటివరకు విధులు నిర్వహించిన పిచ్చయ్య మృతి తోటి కార్మికులు, స్నేహితులు చాలా దుఃఖంలో ఉన్నారు. ఇటువంటి కార్మికుడు కోల్పోవడం చాలా భాధగా ఉందని వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ అయన భౌతిక కాయానికి ఏపీ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) గౌరవ అధ్యక్షులు జె.వి.రమణ రాజు,ఏపీ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కూనపాముల విఘ్నేష్ పూలమాల వేసి నివాళుర్పించారు. అనంతరం పిచ్చియ్యకి ప్రభుత్వం నుంచి రావలిసిన ఎక్స్గ్రేషియా, మట్టి ఖర్చులు మొదలైన రాయితీలు, ముఖ్యంగా ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం వచ్చేటట్లు యూనియన్ పరంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక మునిసిపల్ కార్యదర్శి బొక్క శ్రీను,ముప్పిడి శ్రీను,ఇంగుర్తి నాగరాజు, ముప్పిడి సురేష్,కొత్తూరి శ్రీను, నాగదుర్గారావు, కొత్తూరి పెద్ద శ్రీను,దుద్దె మూసలయ్య, దుద్దె సూర్యచంద్రరావు తదితర మునిసిపల్ కార్మికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## 23న మున్సిపల్ వర్కర్స్ యూనియన్ విస్తృత సమావేశం

విశాలాంధ్ర - ఏలూరు: ఈనెల 23న జంగారెడ్డిగూడెంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఏలూరు జిల్లా విస్తృత సమావేశం జరుగుతుందని యూనియన్ జిల్లా అధ్యక్షులు కూనపాముల విఘ్నేష్ తెలిపారు. జంగారెడ్డి గూడెంలో జరుగు సమావేశం ప్రాముఖ్యతను వివరిస్తూ ఏలూరు ఆర్ఆర్ పేట ఎస్ ఆర్ టు వద్ద ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. విగ్నేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వివిధ కార్పొరేషన్లలో పురపాలక సంఘాలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్, కాంటాక్ట్ ఉద్యోగ కార్మికులను, రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం హామీని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఏఐటియూసీ జిల్లా అధ్యక్షులు రెడ్డిశ్రీనివాస్ డాంగే, జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఏ అప్పలరాజు మాట్లాడుతూ పబ్లిక్ హెల్త్ కార్మికులకు నెలకు రూ.21 వేలు వేతనం ఇస్తున్నారని వాటర్ సప్లై, పంపులు చెరువులలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ కార్మికులకు కేవలం నెలకు రూ.15వేలే వేతనం ఇస్తున్నారని వారు పేర్కొన్నారు. ఇంజనీరింగ్ విభాగంలో అన్ స్కిల్డ్ వర్కర్లకు రూ.21వేలు, సెమీ స్కిల్డ్ వర్కర్ కు రూ. 25వేలు, స్కిల్డ్ వర్కర్ కు రూ. 29వేలు నెలకు వేతనం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈనెల 23న జంగారెడ్డిగూడెం లో జరుగు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా విస్తృత సమావేశానికి ఇంజనీరింగ్ విభాగంలో చేస్తున్న ఉద్యోగ సిబ్బంది హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి బి నారాయణరావు,యూనియన్ సహాయ కార్యదర్శి ఎస్ శ్రీనివాసు పాల్గొన్నారు.

# పేదలకు ఇళ్ల స్థలం ఇవ్వాలి : ఉప్పలూరి

విశాలాంధ్ర - ఏలూరు : పేదలకు పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామాలలో ముడుసెంట్లు ఇళ్ల స్థలం ఇవ్వాలని సీపీఐ ఏలూరు ఏరియా కార్యదర్శి ఉప్పలూరి హేమశంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ ఏలూరు ఏరియా కార్యవర్గ సమావేశం ఆర్ఆర్‌పేట, స్ఫూర్తి భవన్‌లో అడ్డగర్ల లక్ష్మీ ఇందిర అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో పాల్గొన్న ఉప్పలూరి హేమశంకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో భాగంగా పేద ప్రజలకు గత ప్రభుత్వం ఇచ్చిన సెంటు భూమి కాకుండా పట్టణ ప్రాంతాల్లో పేదలకు రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలం ఇస్తామని హామీ ఇచ్చి ఎన్నికల్లో గెలిచి ఇప్పటివరకు ఆ హామీ అమలుకు ఇటువంటి చర్యలు చేపట్టలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా పేద ప్రజల సొంతింటి కలను నిజం చేసేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసేలా గత ప్రభుత్వంలో పట్టాలు పొందిన లబ్ధిదారుల నుంచి అర్జీలను సేకరించి 18న గ్రామ వార్డు సచివాలయాల వద్ద ధర్నా నిర్వహించాలని, అర్జీలను ప్రభుత్వానికి ఇవ్వాలని సీపీఐ పార్టీ రాష్ట్ర సమితి ఇచ్చిన కార్యక్రమంలో భాగంగా రేపటినుంచి పట్టాదారుల వివరాలను సేకరించి అర్జీలను నమోదు చేయించే కార్యక్రమం ఏలూరు నగరంలో నిర్వహిస్తున్నామని ప్రజలంతా ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం కార్యక్రమ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఏలూరు ఏరియా సహాయ కార్యదర్శి కురెళ్ల వరప్రసాద్, కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల లక్ష్మీ ఇందిర, బల్ల కనకదుర్గారావు, తెర్లాపు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ప్రథమ ఉపాధ్యాయుడిగా దేవానంద్‌కుమార్

విశాలాంధ్ర మండవల్లి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొత్తం 170 డిగ్రీ కాలేజీలకు, 2500 మంది డిగ్రీ కళాశాల అధ్యాపకులు పనిచేయుచుండగా వారిలో అత్యుత్తమ అధ్యాపకులను 19 మందిని ఎంపిక చేయగా మైలవరం డాక్టర్ ఎల్ హెచ్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగుశాఖ అధ్యాపకులుగా పనిచేస్తున్న డా. మెండా దేవానంద్ కుమార్ రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచారు. సోమవారం ఉదయం గం.10 లకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్ చేతుల మీదగా అవార్డును అందుకుంటున్న సందర్భంగా మండవల్లి గ్రామానికి చెందిన మెండ హెజ్కియా, తెరిసా దంపతుల తృతీయ సంతానం డాక్టర్ మెండా దేవానంద్ కుమార్‌కు కుటుంబ సభ్యులు మెండా సురేష్, గ్రామ సర్పంచ్ మెండా ఝాన్సీ, గ్రామస్తులు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.

## మహమ్మద్ షరీఫ్‌ను మైనార్టీ అఫైర్స్ చైర్మన్‌గా నియమించడం అభినందనీయం

విశాలాంధ్ర - కైకలూరు : అడ్వైజర్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ( మైనార్టీ అఫైర్స్ ) క్యాబినెట్ ర్యాంక్ చైర్మన్ గా మహమ్మద్ షరీఫ్‌ను నియమించడంపై కైకలూరు పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ జానీ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భముగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా నూతనంగా మైనార్టీ అఫైర్స్ ర్యాంక్ చైర్మన్ గా మహమ్మద్ షరీఫ్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి సయ్యద్ బాషిద్, నియోజక మైనారిటీ సెల్ అధ్యక్షుడు రఫీక్, మండలపార్టీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఉ స్మాన్, కలిదిండి మండల ఐటీడీపీ కోఆర్డినేటర్ అస్లాం బషారు, జిలాని షేక్ అన్వర్ భాష బాబులు,తది తరులు పాల్గొన్నారు.

## అర్హులకు ఓటు హక్కు కల్పించాలి

విశాలాంధ్ర - లింగపాలెం: ఓటర్ల చేర్పులు మార్పులపై లింకపాలెం మండలంలో నిర్వహించిన ప్రత్యేక శిబిరాన్ని డిప్యూటీ కలెక్టర్ ఎం.ముక్కంటి పరిశీలించారు. లింగపాలెం మండలంలోని ధర్మాజీగూడెంలో పోలింగ్ కేంద్రాలను సందర్శించి సిబ్బంది నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఓటర్ల మార్పులు, చేర్పులపై జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మృతి చెందినవారిని, గ్రామాలను విడిచి వెళ్లినవారి ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించాలని తెలిపారు.అర్హులైన వారిని ఓటర్లుగా నమోదు చేసుకోవాలని, జాబితాలో పొర పాటులను సవరించాలని సిబ్బందికి సూచించారు. ప్రతి దరఖాస్తును పరిశీలించి వాస్తవాలను పరిగణలోకి తీసుకో వాలని కోరారు. ఈయనతో పాటు ఉప తాహసిల్దార్ ప్రసాదు, సర్వే డిప్యూటీ తహసిల్దార్ నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## 14న ధర్నా జయప్రదం చేయండి : సీపీఎం

విశాలాంధ్ర - కలిదిండి: ప్రజా సమస్యల పరిష్కారానికి 14న తహసీల్దార్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో ప్రజలందరూ పాల్గొనాలని సీపీఎం పార్టీ కలిదిండి మండల కార్యదర్శి శేషపు. మహంకాళీరావు పిలుపునిచ్చారు. సీపీఎం పార్టీ దేశవ్యాప్త పిలుపులో భాగంగా ఆదివారం కోరుకొల్లు గ్రామంలో ప్రజాపోరు యాత్ర చేసి కరపత్రాలు పంచి ప్రచారం నిర్వహించారు. రాజ్యాంగ విరుద్ధమైన జమిలి ఎన్నికలను ప్రజలందరూ వ్యతిరేకించాలని తెలిపారు. నిత్యవసర సరుకులు. డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరలు తగ్గించాలని, ఉచిత ఇసుకను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, విద్యుత్ ట్రూ ఆఫ్ చార్జీలను రద్దు చేయాలని, మహిళలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా 14న జరుగుతున్న ధర్నాలో ప్రజలందరూ పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కార్యకర్తలు జక్కుల. మహేష్, గోసంగి వినోద్, చిన్నం. మాధవ, చిప్పాడా. రమేష్, పంతగాని. ప్రకాష్, పెనుమాల. రమేష్, సింగవరపు. లాజరు, పాము. సుధాకర్, ఎస్. భగత్ సత్య కుమార్ పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇళ్ల స్థలాలివ్వాలి : సీపీఐ

**విశాలాంధ్ర ద్వారకాతిరుమల:** అర్హులందరికి మూడు సెంట్లు ఇంటిస్థలంతో పాటు నిర్మాణానికి 5లక్షలు మంజూరు చేయ్యాలని ద్వారకాతిరుమల మండల సీపీఐ కార్యదర్శి గొలిమే బాలయేసు డిమాండ్ చేశారు. ఈనెల 18న సిపిఐ, వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్రవ్యాప్త పిలుపుమేరకు మండలంలోని సచివాలయాల వద్ద ధర్నానిర్వహిస్తామని బాలయేసు తెలిపారు. ఈసందర్బంగా ఆదివారం మండలంలోని మద్దులగూడెం, సి. హెచ్. పోతేపల్లి, కోడిగూడెం గ్రామాల్లో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈసందర్బంగా బాలయేసు మాట్లాడుతూ ప్రతికుటుంబానికి 3సెంట్లు ఇంటి స్థలం, ఇసుక, సిమెంట్, ఐరన్ ఉచితంగా అందజేసి నిర్మాణ ఖర్చుల నిమిత్తం 5లక్షలు రాష్ట్రప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్చేశారు. కార్యక్రమంలో గంజిపెద్దిరాజు, గంజి నాగలక్ష్మీ, సిపిఐ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## హక్కుదారుల ఉద్యమంగా రాజ్యాంగ దినోత్సవం

డీవీవీయస్ వర్మ

**విశాలాంధ్ర- తణుకు :** 26న రాజ్యాంగ దినోత్సవాన్ని తణుకులో కార్మిక సంఘాలు, పౌరసంఘాలు, వివిధ తరగతుల ప్రజాసంఘాల ఐక్యంగా నిర్వ హించాలని స్థానిక సురాజ్య భవనంలో జరిగిన సన్నాహక సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన రాజ్యాంగ ప్రచార వేదిక సమన్వయ కర్త డివివియస్ వర్మ మాట్లాడుతూ మన ఓటుతోనే ప్రభుత్వాలు ఏర్పడుతు న్నాయని, మన పన్నుల సొమ్ముతోనే ప్రభుత్వాలు నడుస్తున్నాయని భారత రాజ్యాంగం ప్రజలనే యజ మానులను చేసిందన్నారు. మన రాజకీయం ప్రజలను కేవలం ఓటర్లగా, పాలకులు విదిలించే సంక్షేమం పొందే లబ్ధిదా రులుగా చేసిం దన్నారు. రాజ్యాంగం ప్రకారం మనం హక్కుదారులం అన్న గుర్తింపుతో రాజ్యాంగాన్ని అమలు చేసేలా నవంబరు 26న రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకోవాలని ప్రజాసంఘాలకు విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలకు అనుగుణంగా దేశంలో ఒక శాతం దగ్గర పోగుపడ్డ సంపదను వివిధ పన్నుల ద్వారా వికేంద్రీకరించి ప్రజలకు స్వతంత్ర జీవనాన్ని అందించాలన్న లక్ష్యాన్ని సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పి వి ప్రతాప్ (సీఐటీయూ), దేవ పెద్దిరాజు (ఏఐటీయూసీ), పేరూరి మురళీ కుమార్, గొల్లపల్లి అంబేద్కర్ (సామాజిక న్యాయ పోరాటసమితి), నీలం మాల్యాద్రి (సమతా ఎడ్యుకేషన్ సొసైటీ), డా. రమేశ్ చంద్రబాబు (తణుకు స్టడీ సర్కిల్), కామన మునుస్వామి (ఇండియన్ లాయర్స్ యూనియన్), కౌరు వెంకటేశ్వర్లు (పౌరహక్కుల సంఘం), యస్ మనోరమ( రాజ్యాంగ పరిరక్షణ సమితి), జి కరుణాకర చౌదరి (సీనియర్ సిటిజన్స్), టి అప్పలస్వామి (ఎఐయస్ ఎఫ్), కట్టా గోపాలకృష్ణ (బిసి సంఘం), టి పాండు రంగారావు (టైలర్స్ సంఘం), ఎ శ్రీనివాస్ (నాయీ బ్రాహ్మణ సంఘం), జి హనుమంతరావు (సైకిల్ వర్కర్స్ యూనియన్), జి శ్రీనివాసరావు (విశ్వ బ్రాహ్మణ సంఘం) ఇంకా మోటార్ సైకిల్ మెకానిక్స్ యూనియన్ - స్వర్ణకార సంఘం అరుంధతీయ యువజన సంఘం -దళిత సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు

## అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

**విశాలాంధ్ర కొయ్యలగూడెం:** పోలవరం నియోజవర్గం కొయ్యలగూడెం మండలం సరిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బొత్తప్పగూడెంలో మూడు కుటుంబాలు నివాసం ఉంటున్న రెండు తాటకు ఇల్లు అగ్ని ప్రమాదంలో కాళీ బూడిద అయిపోయాయి. విషయం తెలుసుకున్న జనసేన మండల అధ్యక్షులు తోట రవి,సరిపల్లి సర్పంచ్ తాడేపల్లి గోపి, జనసేన మండల ఉపాధ్యక్షులు అల్లం సత్తిరాజు, జనసేన మండల కార్యదర్శి వెంకటేశ్వరరావు, జనసైనికులు కార్యకర్తలు వెంటనే స్పందించి రూ.25వేల విలువగల నిత్యావసర సరుకులు, దుస్తులు,వంట సామాగ్రి, దుప్పట్లు, సహాయం చేయడం జరిగింది. ప్రమాదానికి కారణాలు తెలుసుకొని ప్రభుత్వం నుండి ఇల్లు వచ్చే విధంగా ప్రయత్నిస్తామని మండల అధ్యక్షులు తోట రవి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దాకారపు మధు,పట్టపు రత్నకుమార్, తోటరామదండు, మందపాటి రాజేష్,చెట్ల వెంకటరమణ, అంకం రాంబాబు,చెట్ల నరేంద్ర, లక్కాజుల సాయి, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి సహకరించండి

**విశాలాంధ్ర - కొయ్యలగూడెం :** మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణం పరింపుడి గ్రామపంచాయతీ అభివృద్ధికి, సహకరించాలని కేంద్రమంత్రి శ్రీనివాస శర్మను గ్రామపంచాయతీ సర్పంచ్ ముప్పిడి విజయ కుమారి కోరారు. భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చ అధ్యక్షురాలు నిర్మల కిషోర్ గృహానికి ఆదివారం విచ్చేసిన కేంద్రమంత్రి శ్రీనివాస శర్మను గ్రామపంచాయతీ సర్పంచ్, కూటమి పార్టీల నాయకులు, మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. సర్పంచ్ విజయ కుమారి ఆయనతో మాట్లాడుతూ గ్రామంలోని సిసి రహదారులకు, డ్రైనేజీ నిర్మాణానికి, కోటి 20 లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేయాలని, ఆమె కోరడంతో సానుకూలంగా స్పందించిన మంత్రి తమ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

**విశాలాంధ్ర-ఉండి:** అర్హులైన పేదలం దరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి మౌలిక వసతులు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, ఉప కార్యదర్శి ఆర్. వెంకట్రావు ప్రభుత్వం డిమాండ్ చేశారు. సంఘ ఆధ్వర్యంలో పశ్చిమగోదావరి జిల్లా మండల కేంద్రమైన ఉండి జంగాల కాలనీలో సంఘ కార్యదర్శులు ఆవుల శేఖర్, ఆర్. వెంకట్రావు, సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వ రరావు, జిల్లా సంఘ అధ్యక్ష కార్యదర్శులు కలి శెట్టి వెంకట్రావు, కళింగ లక్ష్మణరావు, దర ఖాస్తు ఫారాలను, కరపత్రాలను, ఆది వారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆవులు శేఖర్ , ఆర్. వెంకట్రావు, ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం గ్రామాలలోసెంటున్నార, పట్టణాల్లో సెంటు ఇళ్ల స్థలాలు ఇచ్చి చేతులు దులుపు కుందని విమర్శించారు. అవి కూడా నివాసయోగ్యం కానీ ప్రాంతాలలో ఇచ్చారని ఎద్దేవ చేశారు. పిల్లాపాపలతో ఉండే పేదలకు సెంటు సెంటున్నర ఇళ్ల స్థలాలు ఏం సరిపోతాయని ప్రశ్నించారు. ఏరు దాటకముందు ఏరుమల్లయ్య ఏరు దాటాక బోడి మల్లయ్య అనే చందంగా వ్యవహరించిన వైసీపీ ప్రభుత్వానికి గత సార్వత్రిక ఎన్నికలు ప్రజలు తగిన బుద్ధి చెప్పారని విమర్శించారు. ప్రభుత్వం అర్హులైన పేదలకు గ్రామాలలో మూడు సెంట్లు పట్టణాలలో రెండు సెంట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు కూటమి ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు కావస్తున్న ఇళ్ల స్థలాలు ఊసే ఎత్తకపోవడం దారుణం అన్నారు. ఈ ప్రభుత్వంలోనైనా గత ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకొని గ్రామాల్లో మూడు సెంట్లు పట్నాలలో రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. హామీని పెడచెవిని పెడితే కూటమి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈనెల 18న ఇళ్ల స్థలాలు ఇవ్వాలని మౌలిక వసతులు కల్పించాలని అన్ని గ్రామ, వార్డు, మండల, కేంద్రాల్లో ధర్నా చేపడతామని తెలిపారు. సంఘ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కలి శెట్టి వెంకట్రావు, లక్ష్మణరావు మాట్లాడుతూ మౌలిక వసతులైన రోడ్లు, డ్రైనేజీ ,మంచినీరు, విద్యుత్ దీపాలు సౌకర్యాలు కల్పించడం రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శిం చారు. పేదలు నివాసం ఉండే ప్రాంతాలలో ఆయా సౌకర్యాలు లేక అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలు, వ్యవసాయ కార్మికులు అంటే ప్రభుత్వాల కు చిన్న చూపు గా ఉందని విమర్శించారు. పేదలు వ్యవ సాయ కార్మికులు నివాసం ఉండే ప్రాంతాలకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యుడు సన్నపాల శ్రీను, కోన గొల్లయ్య, ఏరియా సమితి కార్యదర్శి టి. శ్రీనివాసు, పత్తివాడ గణపతి పాల్గొన్నారు.

## మంత్రి శ్రీనివాస వర్మను కలిసిన ప్రసాద్

**విశాలాంధ్ర, జీలుగుమిల్లి :** కేంద్రమంత్రి శ్రీనివాస వర్మను భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్ ఆదివారం మర్యాదపూ ర్వకంగా కలిశారు. జంగారెడ్డి గూడెంలో జరిగిన క్షత్రియ వన సమారాధనకు శ్రీనివాస్ వర్మ విచ్చేశారు. స్థానిక నేత ఎంఎస్ఆర్ ఇంటివద్ద చాట్రాతి కలిశారు. ఈ సందర్భంగా చాట్రాతి ప్రసాద్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను, రైతాంగ సమస్యలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ సానుకూలంగా స్పందించారని చాట్రాతి తెలిపారు. బీజేపీ నాయకులు పైడిమర్ల కోటిరెడ్డి ఉన్నారు.

## పేదలకు తక్షణమే ఇళ్లస్థలాలు ఇవ్వాలి

**విశాలాంధ్ర పెంటపాడు :** పెంటపాడు గ్రామ ప్రజలకు గత వైసీపీ ప్రభుత్వం హయాంలో కేటాయించిన 523 మందికి, అర్హులైన ప్రతి పేదవారికి తక్షణమే పెంటపాడు లేదా పరిసర గ్రామాలలో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కళింగ లక్ష్మణరావు ప్రభుత్వాన్ని కోరారు. సీపీఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 18న ఇళ్ల స్థలాల కొరకు గ్రామ సచివాలయాల వద్ద వ్యక్తిగత అర్జీల సమర్పణ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పెంటపాడు గ్రామంలోని బీసీ కాలనీ నందు ఇళ్ల స్థలాల లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారికి కరపత్రాలు అందించి, లబ్ధిదారులు మరియు స్థలాలు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాల దరఖాస్తులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో పెంటపాడు ప్రజలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తారని ఎదురుచూపులు చూసారు కానీ, నిరాశే ఎదురయిందని మండిపడ్డారు.ఎన్నికల హామీల మేరకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారం పేదలకు గ్రామాలలో 3 సెంట్లు, ఇంటి నిర్మాణం కొరకు రూ.ఐదు లక్షలు తక్షణమే అందించాలని ఆయన కోరారు. 18న జరగబోయే ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కొనతాల నాగరాజు, నల్లమిల్లి ఫణి శ్రీనివాస్ రెడ్డి, బీసీ కాలనీ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మందుబాబులకు అడ్డాగా పూర్తి కానీ భవనాలు

విశాలాంధ్ర - సీతానగరం: మందు బాబులకు అడ్డాగ నిర్మాణం పూర్తి కానీ ప్రభు త్వ భవనాలు. మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో గత ప్రభుత్వ పాలనలో రైతు భరోసా, ఏ ఎన్ ఎమ్, డిజిటల్ లైబ్రరీ, పాల ఉత్పత్తి కేంద్రం వంటి భవనాలు నిర్మాణం చేపట్టారు కానీ ప్రభుత్వం మారడంతో ఎక్కడి నిర్మాణాలు అక్కడే నిలిచి పోయాయి. కానీ ఇప్పటివరకూ మళ్ళీ నిర్మాణాలు ప్రారంభం కలేదు. అయితే ఈ భవనాల్లో అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకుంటున్నాయి. దీనిలో మందు బాబులకు అడ్డాగా మారుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. అదీకాక మందుబాబులు వల్ల భవనం అనుకొని ఉన్న ప్రజలు భయభ్రాంతు తులకు గురి అవుతున్నట్లు ఆరోపిస్తున్నారు. దీనిపై అధికారులు స్పందించి ఈ భవన నిర్మాణాల పై దృష్టి సారించి ఏదో ఒక నిర్ణయం తీసుకొని పరిష్కారం దిశగా కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రమాదంలో పంచాయతీ కార్యదర్శి దుర్మరణం

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలో బొబ్బిల్లంక గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న గుడిమెట్ల శ్రీ లక్ష్మి గత కొద్ది రోజులు క్రితమే సాధారణ బదిలీ పై వచ్చి విధులు నిర్వహిస్తున్నారు. అయితే శనివారం విధులు ముగించు కొని ఇంటికి వెళుతూ అనారోగ్యంగా ఉండడంతో తన ద్విచక్ర వాహ నం పై మందులు తెచ్చుకోవడానికి వెళుతుండగా ప్రమాదవశాత్తు గడ్డి ట్రాక్టర్ ఢీకొనడంతో అక్కడికి అక్కడే మృతి చెందారు. దీనితో డిఎల్‌పిఓ నాగలత, ఎంపిడిఓ భారతి, ఈఓపి ఆర్డీ మూర్తి, మండల పంచాయితీ కార్యదర్శులు తెలుసుకొని హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని వారిపై కేసు నమోదు చేసి పోస్ట్ మార్టం నిమిత్తం రాజమహేంద్ర వరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీనితో ఒక్కసారిగా మండల వ్యాప్తం గా విషాద ఛాయలు నెలకొన్నాయి. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని మండల ఉద్యోగులు, ప్రజలు ముక్త కంఠంతో కోరుతున్నారు.

## షష్టిపూర్తి మహోత్సవంలో 'సత్తి' దంపతులు

విశాలాంధ్ర - రంగంపేట : పాలమూరుకు చెందిన సత్తి వెంకటరెడ్డి నాగశిరోమణి దంపతుల షష్టిపూర్తి, గోదాన మహోత్సవంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్య నారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్ర మంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు విద్యార్థులు

విశాలాంధ్ర - ఆల మూరు : ఈనెల 24వ తేదీన రామచంద్రపురంలో జరిగే రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు మదర్ థెరిస్సా స్పోర్ట్స్ అండ్ సెల్ఫ్‌డిఫెన్స్ అకాడమీ విద్యా ర్థులు ఎంపికయినట్లు ఆ సమస్త గ్రాండ్ మాస్టర్ టి అబ్బులు తెలిపారు. ఫైటర్స్ వివరాలు ప్రకారం బ్రౌన్ బెల్ట్ విభాగంలో బుంగ అశ్విన్, ఖండ విల్లి మహిమాకర్, అలాగే బ్లూ బెల్ట్ విభాగంలో గెద్దాడ జాయ్ కిరణ్, జి షణ్ముఖ, అలాగే గ్రీన్ బెల్ట్ విభాగంలో కట్టా అను శ్రీకార్తికేయ, వడ్డీ గిరిజ, అలాగే ఎల్లో బెల్ట్ విభాగంలో వడ్డీ కార్తికేయ, గెద్దాడ హర్షిని ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను సీనియర్ మాస్టర్లు వెంకటరెడ్డి, చంద్ర కుమార్, వెంకటలక్ష్మి, కోచ్‌లు సందీప్‌కిరణ్, సత్యకాంత్ అభినందించారు.

## ప్రజా సంక్షేమం,అభివృద్ధే ధ్యేయం

### ఎమ్మెల్యే నల్లమిల్లి

విశాలాంధ్ర - అనపర్తి : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం కొమరిపాలెంలో మాజీ జెడ్పీటిసి, రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్య క్షులు పడాల వెంకట రామారెడ్డి (రాము) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎన్డీ ఏ కార్యాలయాన్ని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ కెనాల్ రోడ్డు, దేవాలయాల అభివృద్ధికి కేటాయిం చిన నిధులు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు వేణుగోపాల రెడ్డి, జనసేన పార్టీ మండల అధ్యక్షులు వీరబాబు, బిజెపి నేత రమణ, ఇంకా పలువురు ఎన్డీఏ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనధికారిక ఇసుక ర్యాంపు మూసివేత

విశాలాంధ్ర - సీతా నగరం: మండలంలో సీతా నగరం గ్రామంలోని కైలా సగిరి ర్యాంపులో దిగడానికి లేకుం డావి ఆర్ ఓ నందీశ్వర రావు జి సి బితో గొయ్యి తీసి మూసివేశారు. శనివారం ఆకస్మిక తనిఖీలో భాగంగా వంగలపూడి ఇసుక ర్యాంపు తనిఖీ చేసి ప్రభుత్వ అనుమ తులు లేకుండా ఎట్టి పరిస్థితు ల్లోనూ అనధికారిక ర్యాంపులు నిర్వహిస్తే చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని అధికా రులను ఆదేశించారు. అలాగే అనధికారిక ఇసుక నిర్వలు ఉంచితే సీజ్ చేసి ప్రభు త్వ అవసరాలకు వాడుకోవాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఉచిత ఇసుక విధానం అమలు చేస్తుందని దానిని పక్కదారులు పతిస్తే ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక టాస్క్ ఫోర్స్ అధికారులు ద్వారా చర్యలు తీసుకోంటామని అన్నారు. అలాగే ఇసుక రవాణా , సరఫరా విషయంలో ఏమైనా అభ్యంతరాలు ఉన్న, అధిక మొత్తంలో నగదు డిమాండ్ చేస్తున్న జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18004252540 కు ఫోన్ చేయాలని జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు తెలియజేశారు.

## ముగిసిన రాష్ట్రస్థాయి ఆటల పోటీలు

### కోచ్‌ల వేతనం రూ.10వేల నుంచి రూ.15వేలకు పెంచేందుకు కృషి

విశాలాంధ్ర - యానాం : పుదుచ్చేరి డైరెక్టరేట్ ఆఫ్ స్పోర్ట్స్ అండ్ యూత్ అఫైర్స్ ఆధ్వర్యంలో యానాంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఛాంపియన్ షిప్ పోటీలు ఆదివారం ముగిశాయి. ఈ వేడుకకు పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణా రావు, యానం ప్రాంతీయ పరిపాలనాధికారి ఆర్ మునిస్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు అకామిడేషన్ కింద రూ. 300 ఇస్తున్నారని, ఇది క్రీడాకారులు పౌష్టికాహారం తీసుకునేందుకు సరిపోదని, దీనిని రూ. 500కు పెంచేలా ముఖ్యమంత్రి రంగస్వామితో మాట్లాడతానని తెలిపారు. వారం రోజులలోనే ఇది అమలయ్యేలా చూస్తానని అన్నారు. కోచ్‌ల వేతనం రూ. 10,000 నుంచి రూ. 15000 వరకు పెంచే విధంగా కృషి చేస్తానని అన్నారు. యానాం సాయి స్పోర్ట్స్ హాస్టల్‌ని శంకుస్థాపన చేసేందుకు ముఖ్యమంత్రి రంగస్వామి ఈనెల 21 యానం రానున్నట్లు చెప్పారు. తాను కూడా ఒక స్పోర్ట్స్ పర్సన్‌గా క్రీడాకారులకు ఎలాంటి సదుపాయాలు కావా లో అవన్నీ కూడా ప్రతి క్రీడాకారునికి అందించే విధంగా తన వంతు సహ కారం అందిస్తానని మల్లాడి కృష్ణారావు హామీ ఇచ్చారు. అనంతరం రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్‌లో గెలుపొందిన విజేతలకు ఆయన బహుమతులను అందజేసి అభినందనలు తెలియజేశారు.

## మానవత సంస్థ విరాళం అందజేత

విశాలాంధ్ర - దేవరపల్లి: దేవరపల్లి మండలం పల్లంట్ల గ్రామంలో మానవత స్వచ్ఛంద సేవ సంస్థ కార్యాలయంలో పల్లంట్ల గ్రామానికి చెందిన పెదపాటి వెంకటరత్నంకు షుగర్ వ్యాధి వల్ల రెండు కిడ్నీలు ఫెయిల్ అయ్యి అనారోగ్యానికి గురి అయ్యి కుటుంబాన్ని పోషించలేక మరణమే శరణం అనుకున్న అతనికి మానవత రాష్ట్ర కన్వీనర్ బలుసు సత్యనారాయణ, విజయలక్ష్మి దంపతుల కుమారుడైన బలుసు మెహర్ శ్రీ రామకృష్ణ మహంత్ జన్మదినం సందర్భంగా వైద్య ఖర్చు నిమిత్తం మరియు కుటుంబ పోషణ నిమిత్తం 5000 రూపాయలు విరాళంగా అందించారు. సేవా సంస్థ సభ్యులు ఈ. డేవిడ్ వేయి రూపాయలు, మానవత సభ్యులు, కిరణ్ విద్య నికేతన్ కరస్పాండెంట్ జి.ఎస్.ఆర్. రెడ్డి వెయ్యి రూపాయలు మొత్తం 7000 రూపా యలు అందించినారు. ఈ సందర్భంగా బలుసు సత్యనారాయణ మాట్లాడుతూ మరణం అనంతరం అవయధానాలు చేయు వ్యక్తులు నుండి కిడ్నీలు సమకూర్చుటకు సహాయ సహకారాలు అందిస్తామని, మందులకు మరియు కుటుంబ పోషణ నిమిత్తం బంధుమిత్రుల నుండి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి మండల మానవతా హెల్త్ డైరెక్టర్ కరుటూరి పానయ్య, భాస్కర్, తదితర సభ్యులు పాల్గొన్నారు.

## సమాజంలో ప్రతి ఒక్కరూ నైతిక విలువలతో బతకాలి

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లిలోని జై కిసాన్ వృద్ధాశ్రమంలో ఈరోజు బలుసు మెహర్ శ్రీరామకృష్ణ మహంత్ జన్మదినం సందర్భంగా వారి తల్లిదండ్రులు అయిన రాష్ట్ర మానవత కన్వీనర్ బలుసు సత్యనారాయణ విజ నీళ్ళయలక్ష్మి దంప తులు అనాధ వయో వృద్ధుల సమక్షంలో జన్మదిన వేడుకలు నిర్వహించుకున్నారు కేకు కట్ చేసి వృద్ధులకు పంపిణీ చేశారు. పళ్ళు, బిస్కెట్లు పంపిణీ చేసినారు మరియు ఈరోజు భోజనం వసతులు ఏర్పాటు చేశారు. వృద్ధులకు నూతన రోగులు, , వస్త్రాలు అందించారు. ఈ సందర్భంగా మండల మానవత డైరెక్టర్, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్

సభ్యులు ఎల్లమాటి సత్యనారాయణ మాట్లాడుతూ మహంత్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలు నిర్వహించు కుంటూ అభినంద దాయకం అని తెలియజేశారు. రాష్ట్ర మానవత కన్వీనర్ బలుసు సత్యనారాయణ మాట్లాడుతూ నవ మాసాలు కానీ పెంచిన తల్లిదం డ్రులను చివరి దశలో, వృద్ధాప్యంలో వదిలేసి సం దున అనాధాశ్రమంలో జీవనం సాగిస్తున్నారు చాలా బాధాకరం, తల్లిదండ్రులు చూడవలసిన బాధ్యత పిల్లలకు ఉన్నది మరియు సమాజంలో ప్రతి ఒక్కరు నైతిక విలువలతో బతకాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి మండల మానవత హెల్త్ డైరెక్టర్ కరుటూరి పానయ్య, విజయ భాస్కర, వృద్ధాశ్రమం నిర్వాహకులు డి. భీమరాజు, తదితరులు పాల్గొన్నారు

## ఆదిత్య ప్రిన్సిపాల్ రమేష్ ఆదిరెడ్డికి రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

విశాలాంధ్ర - గండేపల్లి : ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్‌గా సేవలందిస్తున్న డా రమేష్ ఆదిరెడ్డికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక చేసినట్లు ఆదిత్య విద్యా సంస్థల వైస్ చైర్మన్ డా నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. గత రెండు దశాబ్దాలుగా తమ ఆదిత్య ఇంజనీరింగ్ కళా శాలలో ఇఇఇ విభాగంలో బిటెక్, ఎంటెక్ చేసి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ చేసిన ఈయన వివిధ హోదాలలో విశేష సేవలు అందిస్తూ నేడు ప్రిన్సిపాల్‌గా ఉన్న డా రమేష్ ఆదిరెడ్డికి డా సతీష్ రెడ్డి శుభాభినందనలు తెలియజేశారు. అదేవిధంగా ఆదిత్య అధినేతలు డా ఎన్ శేషా రెడ్డి, ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా ఎం శ్రీనివాస రెడ్డి, వైస్ చాన్సలర్ డా ఎంబి శ్రీనివాసరావు, వివిధ విభాగాల డీన్‌లు విభాగాధిపతులు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డా రమేష్‌కు అభినందనలు తెలిపారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర - కరప : కరప ప్రెస్ ఫోరం కార్యవర్గ ఎన్నిక ఆదివారం జరిగింది. గౌరవ అధ్య క్షులు సిహెచ్ సత్యనారా యణ, డిహెచ్వి సాంబ శివరావు, గునుపే శోభన్ బాబు ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా తుమ్మలపల్లి సత్తిబాబు, కార్యదర్శిగా సాదే వీర రాఘవులు, ట్రెజరీ బుద్దాల రాంప్రసాద్‌లను ఎన్నుకొనుట జరిగింది. ఉపాధ్యక్షులు, జాయిం ట్ సెక్రెటరీ, తదుపరి సమావేశంలో ఎన్నుకొనుట జరుగుతుందన్నారు. మాజీ అధ్యక్షులు నక్క శ్రీనుబాబు, మేడిశెట్టి బాబి, బాబులు వల్లి బాబు, దొరబాబు, మ్యెందు గోవిందు, అడబాల శ్రీనివాసరావు, గుబ్బల ప్రసాద రావు, ప్రకాష్, బుద్దాల చక్రరావు, చంద్ర నగేష్, సభ్యులుగా నూతన కమిటీని ఎన్నుకొండి జరిగిందని అధ్యక్షులు తుమ్మలపల్లి సత్తిబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సత్తిబాబు మాట్లాడుతూ విలేకరుల సమస్యలపై ఏక తాటిపై కలిసికట్టుగా ముందుకు వెళ్తామని ఆయన తెలిపారు.

## అదిత్యలో జెఎన్‌టియూకె సెంట్రల్ జోన్ అథ్లెటిక్స్ మెన్ అండ్ ఉమెన్ అథ్లెటిక్స్

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మం డలం సూరంపాలెం. ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజని రింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ఆధ్వర్యంలో 11, 12 తేదీలలో రెండు రోజుల పాటు జెఎన్‌టి యూకె సెంట్రల్ జోన్ మెన్ విమెన్ చాంపియన్ షిప్ 2024 పోటీలు నిర్వహిస్తారని ఆదిత్య విద్యాసంస్థలు వైస్ చైర్మన్ డా ఎన్ సతీష్ రెడ్డి తెలిపారు. జెఎన్‌టియూ పరిధిలో ఉన్న వివిధ కళాశాలల నుంచి పోటీలలో పాల్గొనే మెన్, ఉమెన్ అథ్లె టిక్, ఫిజికల్ డైరెక్టర్లకు అన్ని రకాల వసతి, అల్పా హార, భోజన వసతులు కల్పించామని డా ఎన్ సతీష్ రెడ్డి తెలిపారు. ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా ఎం శ్రీనివాస రెడ్డి, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కళాశాల ప్రిన్సిపాల్ డా రమేష్ ఆదిరెడ్డి, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి డాక్టర్ రవి పాల్గొన్నారు.

# వన సమారాధనతో ఐక్యత : మంత్రి వాసంశెట్టి సుభాష్

విశాలాంధ్ర - కాకినాడ : నాయకులు, కార్యకర్తల మధ్య ఐకమత్యం నింపేందుకు వన సమారాధనలు తోడ్పడతాయని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. రాజకీయ పార్టీ లకు అతీతంగా కాకినాడ రూరల్ ఎమ్మెల్యే, జనసేన పార్టీ రాజ సభ్యులు పంతం నానాజీ ఆధ్వర్యంలో ఆదివారం జనసేన పార్టీ క్రియా శీలక సభ్యులు, కూటమి నాయకుల కుటుంబాలతో ఏర్పాటు చేసిన 4వ కార్తీక వన సమారాధన మహోత్సవంలో మంత్రి సుభాష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సంవత్సరానికి ఒకసారి నిర్వహించుకునే ఈ వన సమారాధన నాయకులు, కార్యకర్తలు మధ్య ఐక్యత నింపి మరింత ఉత్సాహంగా పని చేసేందుకు దోహదపడుతుం దన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమాలను చూసి ఓర్వలేని వైసీపీ నాయకులు ప్రభుత్వంపై బురదజల్లే పనిలో ఉన్నారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపి పురందేశ్వరి రాష్ట్ర పురోభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. వైసిపి నాయకులు చేస్తున్న నిరాధార ఆరోపణలు సమర్థవం తంగా తిప్పి కొడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుంద న్నారు. భారీ స్థాయిలో ఈ వన సమారాధన ఏర్పాటు చేసిన కాకి నాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీను, మంత్రి సుభాష్ ప్రత్యేకంగా అభినందించారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ నిత్యం పని ఒత్తిడితో సతమత మయ్యే నాయకులు, కార్యకర్త లను ఏకం చేసి, వారి మధ్య సమన్వయం నింపే దుకు ప్రతి ఏటా ఈ వన సమారాధన ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నామన్నారు. కూటమి నాయకులు అందరూ ఏకతాటి పైకి వచ్చి ఐకమత్యంతో ముందుకెళ్తూ కూటమి ప్రభుత్వానికి తమ సంపూర్ణ మద్దతును కొనసాగించాలని కోరారు. కాకినాడ రూరల్ కిరణ్ కంటి ఆసుపత్రి సమీపంలోని మామిడి తోటలో జరిగిన ఈ ఆత్మీయ సమావేశ వనసమారాధనలో శాసనసభ్యులు వనమాడి కొండ బాబు, వరుపుల సత్యప్రభ, మాజీ మంత్రి చిక్కాల రామ చంద్రరావు, మాజీ ఎమ్మెల్యేలు వర్మ, పిల్లి అనంతలక్ష్మి, స్టేట్ సివిల్ సప్లై చైర్మన్ తోట సుధీర్, కూటమి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్, వేలాది మంది వన సమారాధనలో పాల్గొన్నారు. పలు పోటీల్లో పాల్గొని విజయం సాధిం చిన విజేతలకు ఫ్రిడ్జ్, వాషింగ్ మిషన్, మైక్రో వేవన్ తదితర బహుమతులను అతి దుల చేతులమీదుగా విజేతలకు అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బీజేపీ, జనసేన శ్రేణులు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రతి వేడుకకు మొక్కలు నాటండి

విశాలాంధ్ర - ఏలేశ్వరం : మీ కుటుంబాల్లో జరిగే ప్రతి వేడుకకు మొక్కలు నాటడం అలవా టుగా చేసుకోవాలని ప్రకృతి పరిరక్షణ సంఘం అధ్యక్షులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎస్ విజయ బాబు పిలుపునిచ్చారు. ఈ మేరకు స్థానిక వ్యాపార వేత్త, ఊపిరి ఫౌండేషన్ కార్యదర్శి పిచ్చేటి కృష్ణ పుట్టి నరోజును పురస్కరించుకుని స్థానిక జూనియర్ కళాశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విజయబాబు మాట్లాడుతూ పుట్టినరోజులు, పెళ్లి రోజులు, ఇతర వేడుకలకు లక్షల రూపాయలు ఖర్చు చేసే బదులు భావితరాలకు మంచి పర్యావరణం అందించే మొక్కలను నాటడం వల్ల సంతృప్తి ఉం టుందన్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ రాబోయే ప్రకృతి వినాశనాన్ని ఆపాలన్న, ఆక్సిజన్ కూడా కొనుక్కునే దుస్థితి నుండి కాపాడుకోవాలన్న మొక్కలు నాటు కోవ డమే శరణ్యమని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ రాజేష్, పర్యావరణ పరిరక్షణ సంఘంసారథులు నాగేశ్వరరావు, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## సంస్కృతి సంప్రదాయాల సమాహారం శిల్పారామం

విశాలాంధ్ర - కాకినాడ : సంస్కృతిక కార్యక్రమంలో భాగంగా మమత హైస్కూల్ పిఠాపురం నుంచి వచ్చిన విద్యార్థులు శిల్ప రామంను సందర్శించి ఆటల పాటలతో ఆనం దంగా సందడి చేశారు. స్కూల్ కరెస్పాండెంట్ ఎ నాగేశ్వరావు మాట్లాడుతూ చక్కటి ఆహ్లాద కరమైన వాతావరణంలో పిల్లలు ఆనందంగా గడిపారని వ్యక్తం చేశారు. శిల్పారామం ఇంచార్జి ఏఓ ఎ మోహన్ తేజ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటుగా ఆటల్లో, పాటల్లో మరింత రాణించాలని తెలిపారు. ప్రతి ఆదివారం సాయంత్రం 4గంటలకు సంస్కృతిక కార్యక్ర మాలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్ర మంలో మమత హైస్కూల్ ఉపాధ్యాయులు , శిల్పారామం సిబ్బంది, సందర్శకులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ద్విచక్ర వాహనాలు జరబద్రం : ఎస్ఐ

విశాలాంధ్ర - చాగల్లు: ద్విచక్ర వాహనాలు ఎక్కువగా దొంగతనాలకు గురి అవుతున్న వేళ అవగాహన కోసం స్థానిక చాగల్లు పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ నరేంద్ర మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలకు తెప్టింగ్ లాక్ ఏర్పాటు చేసుకోవాలని, అలానే నిర్మానుష్య ప్రాంతంలో బండిని విడిచిపెట్టరాదని తెలిపారు. ఎవరైనా అనుమానిత వ్యక్తులు సంచరిస్తుంటే వెంటనే మాకు తెలియజేయాలని కోరారు. జిల్లా ఎస్పీ ఆదేశానుసారం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఆలయ సిబ్బంది నిర్లక్ష్యంపై హిందూ సంఘాలు ఫైర్

విశాలాంధ్ర - పిఠాపురం : పాదగయ క్షేత్రంలో పవిత్రమైన హోమగుండంలో ఆలయ సిబ్బంది సాంప్రదాయాన్ని మంట గలిపేలా అతి నిర్లక్ష్యంగా హోమ ద్రవ్యాలు మాత్రమే వేయవలసిన స్థానంలో, శ్రీ రాజ రాజేశ్వరీ సమేత శ్రీ కుక్కుటేశ్వర స్వామి ఫోటోలు ముద్రితమై ఉన్న రశీదు పుస్తకాలు బస్తాతో తెచ్చి హోమ గుండంలో వేయడం క్షమించరాని నేరం అని, రేపటిలోగా వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో హిందూ సంఘాలు సోమవారం పాద గయ క్షేత్రం వద్ద ధర్నా చేస్తారని వారు హెచ్చరించారు.

## బీసీ హాస్టల్ వద్ద విద్యార్థుల ఆందోళన

విశాలాంధ్ర - రాజోలు : రాజోలు బిసి బాలుర వసతి గృహం వద్ద వార్డెన్ 40 రోజులుగా సరైన ఆహారం పెట్టడం లేదని ఆదివారం విద్యార్థులు ఆందోళన చేపట్టారు. వార్డెన్ రావాలి ఆకలి తీర్చాలి అంటూ ఆందోళన చేపట్టారు. ఈ హాస్టల్‌లో 40 మంది విద్యార్థులు ఉంటున్నాము, రోజూ వారి పెట్టే ఆహారం బిల్లులు రావడం లేదని మజ్జిగ అన్నం పెడుతున్నారని విద్యార్థులు వాపోయారు. ఆ హాస్టల్‌లో పని చేస్తున్న ఆయా అరువు తెచ్చి ప్రతి రోజు మా ఆకలి తీరుస్తున్నారని విద్యార్థులు అంటున్నారు. 40 మంది విద్యార్థులకు 5 బాత్‌రూమ్‌లు ఉండగా 2 బాత్ రూమ్‌లే పనిచేస్తాయని, ఇతర సౌకర్యాలు కూడా లేవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి మా ఆకలి తీర్చాలని విద్యార్థులు కోరుతున్నారు.

## రెడ్డిపల్లిలో లక్ష పత్రి పూజ

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం మండల పరిధి రెడ్డిపల్లి గ్రామంలోని దుర్గా మల్లేశ్వర స్వామి వారి ఆలయ సన్నిధిలో కార్తీక మాస సందర్భంగా గణపతి హోమం, లక్ష పత్రి పూజ,ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముకుందరావు, దాసరి శర్మ, కరాటం ప్రవీ ణ్, సాపిరెడ్డి వెంకటేశ్వరరావు, కంచర్ల బాబు, ధర్మరాజు, దొర బాబు, రాంబాబు, అబ్బిరెడ్డి రాముడు పాల్గొన్నారు.

## ఘనంగా కోస్తాంధ్ర రెడ్డి వన సమారాధన

విశాలాంధ్ర - అనపర్తి, పెదపూడి : రాజమహేంద్రవరం కేంద్రంగా అనపోతారెడ్డి పరిపాలన కొనసాగించడం జరిగిందని ఆ అనపోతారెడ్డి పేరే గ్రామానికి "అనపర్తి"గా పేరు ఏర్పడినట్లు చరిత్ర చెబుతుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం దుప్పలపూడి నేషనల్ వెంకటరెడ్డి తోటలో కోస్తా ఆంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం, హెల్ప్ హెల్ప్ లైన్ ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన ఘనంగా జరిగింది. అనపర్తి పరిసర ప్రాంతాల నుండి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన సుమారు 25 వేలమంది వన సమారాధనలో పాల్గొనగా ఆ ప్రాంతమంతా జన జాతంగా మారింది. ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం ప్రతినిధులు, సభ్యులు అలుపెరగకుండా చేసిన ఏర్పాట్లు పట్ల ప్రతి ఒక్కరూ ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి అర గంటకు వనసమారాధనకు హాజరైన వారికి కూపన్లు అందజేసి డ్రా తీసి విజేతలకు వేలాది రూపాయల విలువైన వస్తువులు బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కర్రి త్రినాథ్ రెడ్డి, యువజన సంఘం అధ్యక్షులు తాడి చంద్రశేఖర్ రెడ్డి, కోశాధికారి సత్తి వీరిరెడ్డి, మాచర్ల, కనిగిరి ఎమ్మెల్యేలు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు, చిర్ల జగ్గిరెడ్డి, మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి, సెంట్రల్ కాటన్ బోర్డు మాజీ డైరెక్టర్ చింతకుంట శ్రీనివాసరెడ్డి ఇంకా పలువురు ప్రజా ప్రతినిధులు, పలువురు ప్రముఖులు, వివిధ గ్రామాల రెడ్డి సంఘం అసోసియేషన్ సభ్యులు, పలు పార్టీల నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలకు ఎమ్మెల్యే సత్యానందరావు

విశాలాంధ్ర - రావులపాలెం : రావులపాలెం మండలం దేవరపల్లి గ్రామంలో హరిహర దేవరాజు నూతన గృహప్రవేశానికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు హాజరయ్యారు. అనంతరం రావులపాలెం సిఆర్‌సి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన స్వీట్ మూమెంట్ సెలబ్రేషన్ థియేటర్‌ను ప్రారంభించారు. అలాగే మండపేటలోని బాబు అండ్ బాబు కన్వెన్షన్ హాల్‌లో జరిగిన డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రెడ్డి వెంకట సత్య ప్రసాద్ కుమార్తె వివాహ వేడుకకు సత్యానందరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్, గుత్తుల పట్టాభి రామయ్య, పాలూరి సత్యానందం, ఈదాల నల్లబాబు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్ట్ ఆఫ్ ఏపీ పుస్తకంలో చిత్రకారుడు అంజికి స్థానం

విశాలాంధ్ర - కాట్రేనికోన : వివిధ రాష్ట్రాలలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌కి చెందిన ప్రముఖ చిత్రకారులు అందరినీ ఒకచోటకి చేరుస్తూ వారి వారి చిత్రకళా ప్రస్థానం, వారి చిత్రకళా ప్రతిభను తెలుపుతూ ప్రముఖ జాతీయ స్థాయి అంతర్జాల పత్రిక 64కళలు.కాం సంస్థ దాదాపుగా 300 మంది చిత్రకారులతో ఆర్ట్ ఆఫ్ ఏపీ అనే పుస్తకంను ఇటీవల ప్రచురించింది. ఈ పుస్తకంలో కాట్రేనికోన మండలానికి చెందిన చిత్రకారులు అంజి ఆకొండికి స్థానం లభించింది. ఈ సందర్భంగా ఆదివారం విజయవాడ బెరమ్ పార్క్ భవాని నగర్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖా మాత్యులు కందుల దుర్గేష్ చేతులమీదుగా ఈ పుస్తకావిష్కరణ జరిగింది. మంత్రి చేతులు మీదుగా అంజి ఆకొండి ఆర్ట్ ఆఫ్ ఏపీ పుస్తకాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మాజీ ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్, 64కళలు.కామ్ వ్యవస్థాపకులు వై కళాసాగర్ పాల్గొన్నట్లు చిత్రకారుడు అంజి తెలిపారు.

## వాడపల్లి ఆలయంలో హైకోర్టు జడ్జి పూజలు



విశాలాంధ్ర - ఆత్రేయపురం : కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని ఆదివారం రాష్ట్ర హైకోర్టు ఉన్నత న్యాయమూర్తి మహేశ్వర రావు దంపతులు స్వామివారిని సందర్శించారు. వారికి ఆలయ మర్యాదలతో అర్చకులు స్వాగతం పలికి ప్రత్యేక స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ కమిషనర్ ఎన్ఎస్ చక్రధర రావు, అధికారులు, అర్చకులు నాయకులు ముదునూరి వెంకటరాజు, కరుటూరి నరసింహారావు, కాయల జగన్నాథం, కొత్తపేట న్యాయస్థానం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా వెంకట్, రవికుమార్

విశాలాంధ్ర - అమలాపురం : భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా కె వెంకట్, జి రవికుమార్ ఎన్నిక య్యారు. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో మౌలిక వసతులు వెంటనే కల్పించాలి. మలికిపురం ఎఫ్‌డిటి విద్యా సంస్థలను ప్రభుత్వంలో విలీనం చేయాలనీ తీర్మానించారు. అమలాపురం పట్టణంలో ప్రెస్ క్లబ్ నందు అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) బిఆర్ అంబేద్కర్ కోన సీమ జిల్లా ప్రధమ మహాస భను నిర్వ హించారు. అమలా పురం బస్ స్టాండ్ నుండి గడియార స్తం భం వరకు విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహిం చారు. రాష్ట్ర కార్యదర్శి శివా రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ఏఐఎస్ ఎఫ్ చరిత్ర వివరిస్తూ, రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి సమ స్యలపై సమరశంఖం పూరించాలని ప్రసంగిం చారు. అనంతరం అమలాపురం ప్రెస్ క్లబ్ వద్ద మాజీ విద్యార్థి నాయకులు యేసురాజు ఏఐఎస్ఎఫ్ పతాక ఆవిష్కరణ చేసుకొని ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి కళాకారులచే అభ్యు దయ గేయా లపనతో ప్రతినిధుల సభ ప్రారంభించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథి లుగా ఏఐఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు బందెల నాసర్‌జీ, సిపిఐ జిల్లా కార్య దర్శి సత్తిబాబు, ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయ కులు దేవ రాజేంద్ర ప్రసాద్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ విద్యారంగా సమస్యలు పరిష్కారం విద్యార్థుల పోరాటం వల్లే జరుగుతుందని, దేశ స్వాతంత్రంలో పాల్గొన్న ఏకైక విద్యార్థిసంఘం ఎ ఐ ఎస్ఎఫ్ అని, 89 సంవత్స రాలుగా పేద విద్యా ర్థులకు ఉచిత విద్య అందించాలని పోరాటాలు కొన సాగిస్తూనే ఉందని అన్నారు. రాష్ట్రంలో సుమా రుగా 70 వేల మంది ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులు జీవో నెంబర్ 77 వలన ఉన్నత పీజీ విద్యకు దూర మవుతున్నారని. నేడు విద్యాశాఖ మంత్రిగా ఉన్న నారా లోకేష్ జీవో నెం.77ను రద్దు చేస్తా నని హామీ ఇచ్చారని, ఇచ్చిన మాట మీద నిలబడి విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. నూతన అధ్యక్ష కార్యదర్శు లుగా కె వెంకట్, జి రవికుమారలను ఎన్నుకొన్నట్లు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులుగా వెన్నెల, సతీష్, సందీప్, సహాయ కార్యదర్శులుగా సాయిరామ్, భాను కార్తిక్, రషిద్, కోశాధికారిగా లావణ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# ప్రత్తిపాడు వర్తకుల సంఘం ఆధ్వర్యంలో కార్తిక వన సమారాధన

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : ప్రత్తిపాడులో వర్తకుల సంఘం ఆధ్వర్యంలో కార్తిక వన సమారాధనకు కార్యక్రమానికి ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ మాట్లాడుతూ వర్త కులు సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. వర్తకుల కమ్యూనిటీ భవనానికి త్వరలోనే ఏర్పాటు చేసేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం నాయకులు పోలిశెట్టి శ్రీనివాస్, అనంతపల్లి శ్రీను, గుడాల వెంకట రత్నం, తిరుమల ఫ్యాన్సీ శ్రీను ప్రకాష్, మెకానిక్ బాలయ్య, సెల్ పాయింట్ సురేష్, చామంతి బండయ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వైసిపి నేత ముదునూరి మురళీకృష్ణం రాజు హాజరయ్యారు.

## బాలికను అప్పగించిన పోలీసులు

విశాలాంధ్ర - జగ్గంపేట, కిర్లంపూడి : మండల కేంద్రమైన కిర్లంపూడికి చెందిన తప్పిపోయిన బాలికను ఆదివారం తండ్రికి అప్పగించారు. స్థానిక పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన కాటంశెట్టి రాంబాబు శనివారం కుమార్తె దుర్గాదేవిని ఇంటి వద్ద విడిచి తల్లి, కుమారుడుతో కలిసి రాచపల్లి వెళ్ళాడు. తిరిగి వచ్చే సరికి కుమార్తె లేకపోవడంతో పోలీసులకు పిర్యాదు చేశాడు. అతని పిర్యాదు పోలిసులు వెతికి బాలికను ఆదివారం తండ్రికి అప్పగించారు.

## అగ్ని ప్రమాద కుటుంబానికి నిత్యావసరాల పంపిణీ

విశాలాంధ్ర - జగ్గంపేట : మండలంలోని రామవరం రంగవల్లి నగర్ లో గత గురువారం విద్యుత్ షాక్ సర్క్యూట్ తో ఒక పూరి గుడిసె దగ్ధమైంది. దీంతో ఆ కుటుంబం సర్వం కోల్పోయి రోడ్డున పడిపోయింది. ఆ కుటుంబానికి సహాయాన్ని అందించింది పురాణపండ సత్యనారాయణ మూర్తి హరి కుసుమాంబ చారిటబుల్ ట్రస్ట్. ఆదివారం ఆ నిరుపేద కుటుంబానికి ట్రస్ట్ ద్వారా నిత్యవసర సరుకులు, 25 కేజీల బియ్యం, దుప్పట్లను చైర్మన్ శేష సాయి శర్మ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ప్రధాన రాష్ట్ర కార్యదర్శి కర్నా కుల వీరాంజనేయులు మాట్లాడుతూ సర్వం కోల్పోయిన అగ్నిప్రమాదం బాధిత కుటుంబానికి ముందుకు వచ్చి ఆదుకున్న ట్రస్ట్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎవరైనా ఆపదలో ఉంటే ట్రస్ట్‌ను సంప్రదిస్తే తాము ఆదుకుంటామని ఆయన తెలిపారు.

## విద్యార్థులకు తీరనున్న అపార్ కార్డు కష్టాలు

-విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర - కాట్రేనికోన : విద్యార్థులకు అపార్ కష్టాలు తీరను న్నాయి. విద్యార్థులు డేటా అపార్ యాప్ లో నమోదు చేసేందుకు స్కూల్ అడ్మిషన్ రిజిస్టర్‌లో ఉన్న ప్రకారం ఆధార్లో పుట్టిన తేదీ, పేరు, జండర్ తదితర వివరాలు సక్ర మంగా లేకపోవడంతో అవాంతరం ఏర్పడి అనేక ఇక్కట్లు పడేవారు. ఉపాధ్యాయులకు చాలా సమస్యగా ఏర్పడింది. విద్యార్థుల సమస్యపై ఈనెల మూడవ తేదీన విశా లాంధ్ర దినపత్రికలో అపార్ గుర్తింపు కార్డు నమోదుకూ తప్పని అవస్థలు శీర్షికన ప్రచురితమైన వార్తకు విద్యాశాఖ ఉన్నత అధికారులు స్పందించారు. పాఠశాల అడ్మి షన్ రిజిస్టర్‌లోనే పుట్టిన తేదీ, పేరు తది తర వివరాలు తప్పు పడితే పాఠశాల ప్రధా నోపాధ్యాయులు, ఎంఈఓలు సరి చేసు కునే విధంగా అనుమతిస్తూ విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులుజారీ చేశారు. మార్చి 31 వరకు గడువు ఇచ్చారు. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యా యులకు కష్టాలు తీరినట్లు అయింది.


### ప్రకటన

నా క్లయింట్, పిఠాపురం కాపురస్తులు **ఓడూరి రాంబాబు గారి భార్య సూర్య తులసి లక్ష్మి గారు** నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా:

నా క్లయింటు ది.06-11-2024 వ తేదీనాడు పిఠాపురంలో మెయిన్ రోడ్డులో గల జిరాక్స్ షాపుకు జిరాక్స్ తీయించు నిమిత్తం వెళ్ళగా, ది.23-02-1985 సం.రం. తేదీన కుక్కలూరి నారాయణ మూర్తి వగైరాల వద్ద క్రయం పొంది పిఠాపురం సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్ నందు డాక్యుమెంట్ నెం.303/1985 క్రయ దస్తావేజు ఒరిజినల్ దారిలో పడిపోయినది అని తెలుసుకుని వెతకగా కనిపించలేదు. కావున ఒరిజినల్ రిజిస్టర్డ్ క్రయ దస్తావేజు నెం. 303/1985 ఎవరికైనా దొరికిన యెడల నా క్లయింటుకు గాని ఈ క్రింది అడ్రస్ లో గాని ఇచ్చి తగిన పారితోషకం పొందగలరు.

**R.V. Ramana Rao,**
Advocate & Notary
Pithapuram, Ph: 9247478463
Pithapuram
10-11-2024

### ప్రకటన

నా క్లయింట్, పిఠాపురం కాపురస్తులు **గొర్రెల నాగార్జున గారి భార్య గొర్రెల ఆదిలక్ష్మి @ సుగుణ గారు.** నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా:

నా క్లయింటు ది.08-11-2024 వ తేదీనాడు పిఠాపురంలో మెయిన్ రోడ్డులో గల జిరాక్స్ షాపుకు జిరాక్స్ తీయించు నిమిత్తం వెళ్ళగా, నా క్లయింటు ది.29-05-2021 సం.రం. తేదీన రహీమున్నీసా బేగం గార్ల వద్ద క్రయం పొంది పిఠాపురం సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్ నందు డాక్యుమెంట్ నెం.4017/2021 క్రయ దస్తావేజుకు లింకు దస్తావేజు అయిన ది.30-11-2002 సం.రం. తేదీన వల్లూరి శాంతిలత వగైరాల వద్ద ఆకుల నీతా మహాలక్ష్మి, ఆకుల చెల్లాయమ్మ గార్లు క్రయం పొంది పిఠాపురం సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్ నందు రిజిస్ట్రేషన్ కాబడిన ఒరిజినల్ క్రయ దస్తావేజు నెం. 2998/2002 దారిలో పడిపోయినది అని తెలుసుకుని వెతకగా కనిపించలేదు. కావున ఒరిజినల్ రిజిస్టర్డ్ క్రయ దస్తావేజు నెం.2998/2002 ఎవరికైనా దొరికిన యెడల నా క్లయింటుకు గాని ఈ క్రింది అడ్రస్ లో గాని ఇచ్చి తగిన పారితోషకం పొందగలరు.

**R.V. Ramana Rao,**
Advocate & Notary
Pithapuram, Ph: 9247478463
Pithapuram
10-11-2024

# ఇసుక తవ్వకాల చెల్లింపులు నేరుగా బోట్స్ మ్యాన్ సొసైటీలకే జమ

## జేసీ చిన్న రాముడు

**విశాలాంధ్ర – రాజమహేంద్రవరం :** ఇసుక సరఫరా విధానం లో ఎంపనల్డ్ అయి గుర్తింపు పొందిన, రిజిస్టర్ బోట్స్ మ్యాన్ సొసైటి సభ్యులు ఎంతో బాధ్యతతో కూడి వ్యవహరించాల్సి ఉంటుందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక రాజమండ్రీ ఆర్డీవో కార్యాలయం లో సుమారు ఇసుక లావాదేవీలు పై ప్రభుత్వ మార్గదర్శకాలు, చెయ్యవలసిన, చేయకూడని కార్యకలాపాలు తదితర అంశాలపై 90 మంది బోట్స్ మ్యాన్ సొసైటి సభ్యులకి నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాయింట్ కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు మాట్లాడుతూ, నిర్మాణ పనులకు ఎటువంటి అంతరాయం కలగకుండా వినియోగదారులకు ఇసుకను విరివిగా అందించడంలో బోట్స్ మెన్స్ సొసైటి లు మరింత గా ఇసుక తవ్వకాలను చేపట్టాల్సి ఉందన్నారు. బోట్స్ మెన్స్ సొసైటి లకు చెల్లింపుల సమస్య ఇకపై ఉండదని నేరుగా సొసైటీల బ్యాంకు ఖాతాలకు ఇకపై త్రవ్వకాల చెల్లింపు నేరుగా జరపడం జరుగుతుందన్నారు. ఇందుకోసం ఆయా సొసైటీలు క్యూ ఆర్ కోడ్ తో కూడిన బ్యాంకు ఖాతాల నెంబర్ల స్కానర్ ను రిచ్ పాయింట్స్ వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. వినియోగదారులకు పూర్తిస్థాయిలో ఇసుక నాణిబద్ధవంచేందుకు మరి ఎంతమంది తో కలసి ఇసుక త్రవ్వకాలను చేపట్టాలన్నారు. కనీసం ప్రతి రీచ్ లో 1000 నుంచి 2000 మెట్రిక్ టన్నులు ఇసుక త్రవ్వకాలు జరపాల్సి ఉంటుందన్నారు. ఇసుక సరఫరా,, లావాదేవీలు విషయంలో సాంకేతిపర మైన అంశాలపై శిక్షణ ఇచ్చేందుకు ఈరోజు సమావేశం నిర్వహించామన్నారు. ఎటువంటి సందేహాలు ఉన్న నివృత్తి చేసుకోవాలని, నేరుగా సొసైటీల ఖాతాకి డబ్బు చెల్లింపు జరుపుతున్న దృష్ట్యా మరింత సమర్థవంతంగా పనిచేయ్యాలని పేర్కొన్నారు. రీచ్ లా వద్ద క్యూలైన్లో పాటింపు, రికార్డులు నిర్వహణా, లోడింగ్, పర్యవేక్షణా వంటి వాటి విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని జాయింట్ కలెక్టర్ సూచనలను ఇచ్చారు. ట్రాక్టర్ ద్వారా ఇసుక ఓపెన్ రిచ్ పాయింట్స్ వద్ద ఉచిత ఇసుక అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ప్రభుత్వానికి ఎటువంటి రుసుము చెల్లించవలసిన అవసరం లేదన్నారు. పరిపాలన, త్రవ్వకాలు, వాటిపై జి ఎస్ టి మాత్రం చెల్లించాల్సి ఉంటుందన్నారు. రిచ్ వారీగా బోస్ మెయిన్స్ సొసైటీకి చెల్లించాల్సిన రేట్ చార్టు లను ప్రముఖంగా ప్రదర్శించాలని తెలిపారు. డేటా ఎంట్రీ తదితర అంశాలపై అనుమానాలను నివృత్తి చెయ్యడం జరిగింది. రెండు షిఫ్ట్ లలో సిబ్బందిని నియమించి త్రవ్వకాలు చెయ్యడం పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జెసి తెలిపారు. ట్రాక్టర్ ద్వారా ఇసుక త్రవ్వకాలు కోసం ఓపెన్ రిచ్ లకు వొచ్చే వారికి ఎటువంటి ఆటంకం కలిగించరాదని విజ్ఞప్తి చేశారు. అనధికార లోడింగ్ చేసినా, అనుమతులు లేని, సరైనా గుర్తింపు పత్రాలు లేని వాహనాలను రిచ్ పాయింట్స్ ఓపెన్, డి సిల్టేషన్ వద్ద అనుమతించరాదని పేర్కొన్నారు.

# పిల్లి సత్తిబాబును కలిసిన మంత్రి సుభాష్

**విశాలాంధ్ర – తాళ్లరేవు :** తాళ్ళరేవు మండలం నీలపల్లి పంచాయితీకి చెందిన అమలాపురం పార్లమెంటు బిసి సాధికారిక కమిటీ సభ్యులు పిల్లి సత్తిబాబు ఇటివలే శస్త్ర చికిత్స పొంది ఇంటికి వచ్చిన సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వర్యులు వాశంశెట్టి సుభాష్ కలిసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఆయన వెంట తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుత్తుల సాయి, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి ధూళిపూడి వెంకటరమణ (బాబి) టేకుమూడి లక్ష్మణరావు, పితాని విష్ణు, గంజా సూరిబాబు, కట్టా త్రిమూర్తులు, మేడిశెట్టి సత్తిబాబు, నీలపల్లి సర్పంచ్ నాగమణి కర్రి మూర్తి, గుత్తుల సూరిబాబు, టేకుమూడి వివి సత్యనారాయణ, కూనపురెడ్డి బుజ్జి, కామేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# రాజమహేంద్రికి మహర్దశ తెస్తాం

- దశ దిశ మరుస్తా
- మరింత వైభవంగా పుష్కరాలు
- జోష్ లో తెలుగు తమ్ముళ్లు
- రుడా ఛైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి

**విశాలాంధ్ర – రాజానగరం,సీతానగరం :** విజనరీ కలిగిన తమ నాయకుడు,రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాజమహేంద్రవరం నగరానికి మహర్దశ కల్పిస్తామని రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి అన్నారు. రాజానగరం నియోజకవర్గ ఇన్ చార్జి బొడ్డు వెంకట రమణ చౌదరినీ రాజమహేంద్రవరం అథారిటీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్(రుడా)గా నియమిస్తూ ఎన్డీఏ కూటమి ఉత్తర్వులు విడుదల చేయడంతో నియోజకవర్గ కేంద్రమైన రాజానగరంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంగిశెట్టి చంటి బాబు, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు కందుల బాబు రాయుడు అధ్యక్షతన ఆదివారం జరిగిన ర్యాలీలో నియోజవర్గ టీడీపీ,జనసేన,బీజేపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీగా చేరుకొని రుడా ఛైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి,ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ లకు ఘన స్వాగతం పలికారు. స్థానిక గాంధీ బొమ్మ కూడలిలోని బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా రుడా ఛైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి మాట్లాడుతూ విజన్ 2047లో భాగంగా రానున్న ముప్పై,నలభై ఏళ్లను దృష్టిలో పెట్టుకొని ముందు చూపుతో రాజమహేంద్రవరాన్నీ మరింత అబివృద్ధికి చేసేందుకు అవగాహనతో మాస్టర్ ప్లాన్ రూపొం దించడంతో పాటుగా రవాణా, విద్యుత్ సరఫరా వంటి మౌలిక సదుపాయాలు (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) కల్పన దిశగా మార్గనిర్దేశం చేస్తామన్నారు. నియోజకవర్గంలో టీడీపీ నేతలు తన వెంటే ఉండి తన పై కనబరిచిన ప్రేమ ఆప్యా యత లను మరువలేనివని, నాయకులు పెట్టిన బిక్షే తనకు రుడా అని భావిస్తున్నట్లు చెప్పారు. తాను రుడా ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మరోసారి చర్చలు పెడతామని,సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్,మంత్రి లోకేష్ నేతృత్వంలో పుష్కరాలు మరింత కట్టుదిట్టంగా, భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా జరిగే విధంగా చేపడతామని చెప్పారు. రాజానగరం నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా తమ ప్రాంత నాయకులను కాపాడు కోవడంతో పాటు బాధ్యతలు చేపట్టిన రుడాకి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ మాట్లాడుతూ నీతి నిజాయితీ,నిబద్ధతకు మారుపేరైన బొడ్డు వెంకట రమణ చౌదరికి రుడా రావడం అభినందనీయమన్నారు. గడిచిన ఎన్నికల్లో ఎమ్మెల్యే,ఎంపీ సీట్లు పొత్తులో భాగంగా తనతో పాటు ఎంపీ పురం దేశ్వరికి కేటాయించినప్పటికి తమ ఇరువురి విజ యంలో కీలకపాత్ర పోషించిన వ్యక్తిగా వర్ణించారు. బొడ్డుకి రుడా రావడం ఈ ప్రాంత వాసులకు అదృష్టంగా భావిస్తున్నామన్నారు.

**తూర్పు గానుగూడెంలో :** బొడ్డు వెంకట రమణ చౌదరి రుడా ఛైర్మన్ గా నియమితులైన తర్వాత తొలిసారిగా మండలంలోని తూర్పు గానుగూడెం విచ్చేశారు. దీంతో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, కో ఆర్డినేటర్ బత్తుల వెంకట లక్ష్మీ ,తెలుగు యువత జిల్లా అధ్యక్షులు కందుల బాబు రాయుడు,జనసేన నాయకులు ఘనస్వాగతం పలికారు. అక్కడ నుండి రాజానగరం విచ్చేశారు. అనంతరం అభిమానులు నడుమ భారీ ర్యాలీగా కోరుకొండలోని లక్ష్మి నరసింహ స్వామి ఆలయానికి తరలి వెళ్ళారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు గంగిశెట్టి చంటిబాబు,కంటే కేశవ రావు, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు కందుల బాబు రాయుడు, ఎన్డీఏ కూటమి నాయకులు మోది సత్తిబాబు, తోట రామకృష్ణ,నూనె వెంకన్న, చిట్టిప్రోలు పద్దరాజు, పెద్దిరెడ్డి నారాయణస్వామి, నీలపాల అరవ రాజు,బత్తుల త్రిమూర్తులు, దేశాల శ్రీను, కుర్రే శ్రీను, మద్దిరెడ్డి చిన్న వెంకటేశ్వరరావు, నాతిపం జాన్, గళ్ళరంగా, సీతానగరం మండలం నుండి గద్దె వెంకట కృష్ణ చౌదరి, నాని, మండ శ్రీను,రాయుడు బుజ్జి, గద్దే శ్రీను,సింహాద్రి వీర్రాజు, రాజానగరం, సీతానగరం, కోరుకొండ మండలాలు టీడీపీ నాయకులు అభినందనలు తెలిపారు.

## పిజిఆర్ఎస్‌కు అధికారులు హాజరవ్వాలి

**విశాలాంధ్ర బ్యూరో – తూర్పుగోదావరి :** ప్రతి సోమవారం నిర్వహించే జిల్లా, డివిజన్, మండల స్థాయి పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నవంబర్ 11 వ తేదీ సోమవారం యధావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజమహేంద్రవరంలోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి అందరూ జిల్లా స్థాయి అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని అన్నారు. జిల్లా కలెక్టర్, ఇతర జిల్లా అధికారులు ఉదయం 10.00 నుంచి మ.1.00 వరకు ఫిర్యాదులను కలెక్టరేట్ లో స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు.రెవెన్యూ, మునిసిపల్, మండల, గ్రామ, వార్డు సచివాలయాలలో ప్రజా సమస్యలు పరిష్కార వేదిక లో ఫిర్యాదులు అందచేయాలని కలెక్టర్ తెలియచేశారు. మండల స్థాయి అధికారులు మండల ప్రధాన కేంద్రంలో ఒకచోట హాజరై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించాలన్నారు.

## వన సమారాధనలు వారసత్వ వారధులు

**విశాలాంధ్ర – నిడదవోలు :** పవిత్ర కార్తీక మాసంలో నిర్వహించే వన సమారాధ నలు సంప్రదాయాలను మరో తరాన్ని అందించే వారసత్వ వారధులని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్ అన్నారు.నిడదవోలు పద్మశాలీల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం బండి రవి మన సమూదాయంలో, నిడదవోలు గోకుల కృష్ణ యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భూపతి ఆదినారాయణ వన సముదాయంలో ఆదివారం నిర్వహించిన కార్తీక వన సమారాధనల్లో కందుల దుర్గేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుర్గేష్ మాట్లాడుతూ వనసమారాధన సందర్భంగా నిర్వహించే కార్యక్రమంలో కుటుంబాల సమేతంగా పాల్గొనడం వల్ల ఆయా కుటుంబాల మధ్య సత్సంబంధాలు ఏర్పడడంతో పాటు తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలను మరో తరాని కి అందించడానికి వనసమారాధనలు వారధిలవుతాయన్నారు. పిల్లల ఆటలు పోటీలను తిలకించడంతోపాటు, ఆయా సంఘాల నాయకులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్చార్జ్ బూరుగుపల్లి శేషారావు, మున్సిపల్ చైర్పన్ భూపతి ఆదినారాయణ, కొమ్మిన వెంకటేశ్వరరావు, ఆయా కుల సంఘాల నాయకులు, పలు కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితునికి ఆర్థిక సాయం

**విశాలాంధ్ర – ప్రత్తిపాడు :** మండలంలోని పెద్దిపాలెం గ్రామానికి చెందిన విత్తనాల ప్రసాద్ ఇటీవల బాణాసంచా కాలుస్తూ గాయపడడంతో ఆ కుటుంబాన్ని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ నేత ముదునూరి మురళి కృష్ణంరాజు పరామర్శించారు. విత్తనాల ప్రసాద్‌కు రూ.20వేల ఆర్థిక సహాయం మురళి కృష్ణంరాజు అందజేశారు. ఈ సందర్భంగా మురళి కృష్ణంరాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో వైసీపీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ఏ సమస్య వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించారు. గ్రామాల్లో వైసీపీ కార్యకర్తలను మురళి కృష్ణంరాజును పరిచయం చేసుకున్నారు. వైసీపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైం దన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు బెహరా దొరబాబు, వైస్ ఎంపీపీ 2 లొండ రత్న కుమారి బాబు, దేవర రమేష్, దేవ లక్ష్మణ, ఏపూరి రామా రావు, అమరాధి కాశి, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ

**విశాలాంధ్ర – ఆలమూరు :** మండలంలోని చెముదులంక గ్రామంలో అయ్యప్ప స్వామిల పడిపూజ ఆదివారం ఘనంగా జరిగింది. ఆ గ్రామ ధన లక్ష్మి అమ్మవారి ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ మున్నంగి ప్రభాకరశర్మ మొదటి సారి శబరిమల యాత్ర చేపడుతున్న సందర్భంగా గణపతి హోమం,అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమాలను నిర్వహించారు. గారపాటి శివన్నారాయణ స్వామి ఆధ్వర్యంలో పడిపూజను నిర్వహించారు.